Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 174 | హైదరాబాద్ | సోమవారం 18 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం లో హైదరాబాద్ మహానగరం సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. ఉన్న నగరాన్ని వదిలేసి ఫ్యూచర్ సిటీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి వృథా ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంలో జరుగుతున్న జాప్యానికి నిరసిస్తూ త్వరలో భారీధర్నా నిర్వహిస్తామని చెప్పారు. హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి ఇప్పటి నుంచే కార్యకర్తలు, నాయకులు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే..

# మళ్లీ అభివృద్ధి

## కాంగ్రెస్ పాలనలో సంక్షోభంలోకి హైదరాబాద్

- టిమ్స్ ఆస్పత్రుల జాప్యంపై త్వరలో భారీ ధర్నా
- హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ విజయానికి ఇప్పటి నుంచే కృషి చేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్/ఎల్బీనగర్, మే 17 (ప్రజాతీర్పు):**

హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి పట్టాలు ఎక్కాలి అంటే కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తీసుకురావడమే ఏకైక మార్గ మని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం లో హైదరాబాద్ మహానగరం సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. ఉన్న నగరాన్ని వదిలేసి ఫ్యూచర్ సిటీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి వృథా ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంలో జరుగుతున్న జాప్యానికి నిరసిస్తూ త్వరలో భారీధర్నా నిర్వహిస్తామని చెప్పారు. హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి ఇప్పటి నుంచే కార్యకర్తలు, నాయకులు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సి వ్ రివిజన్ (సర్)పై అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్క ఓటు కూడా తొలగించకుండా చూడాల న్నారు. ఆదివారం ఎల్బీనగర్ నియోజక వర్గంలో జరిగిన 'మన బూత్ బాధ్యత' అనే ప్రత్యేక స్పెషల్

- మిగతా 2వ పేజీలో



# రైతులకు ధోఖా

- కనీసం ధాన్యం కొనలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం
- ధాన్యం సేకరణకు ప్రతి పైసా కేంద్రానిదే..
- 'సర్' మొదటిసారి జరగడం లేదు
- కాంగ్రెస్ హయాంలో అనేకసార్లు చేపట్టారు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మే 17 (ప్రజాతీర్పు): 'కాంగ్రెస్ ప్రభుత్వం డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చి మోసం చేసింది.. కనీసం ధాన్యం కొనలేని స్థితిలో ఉంది.. తన నిర్లక్ష్యాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తుం ది' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. రైతు రుణమాఫీ పూర్తి చేయలేదు, రైతు కూలీలకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని,

- మిగతా 2వ పేజీలో



# కేరళ సీఎంగా నేడు సతీశన్ ప్రమాణం

### మంత్రులుగా 20 మంది ప్రమాణం

### తిరువనంతపురంలో భారీగా ఏర్పాట్లు

తిరువనంతపురం: కేరళలో దశాబ్దకాలంపాటు అధికారానికి దూరమైన కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి నేడు నూతన ప్రభుత్వాన్ని కొలువుతీర్చనుంది. ఇందులోభాగంగా కేరళ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత వీడీ సతీశన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. సోమవారం ఉదయం 10 గంటలకు తిరువనంతపురంలోకి సెంట్రల్ స్టేడియంలో సతీశన్‌తోపాటు 20 మంది నేతలు ప్రమాణస్వీకారం చేయనున్నారు. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలు, ప్రముఖులు, పెద్ద సంఖ్యలో

- మిగతా 2వ పేజీలో




# సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 38కు పెంపు

### ఆర్డినెన్స్ తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 34 నుంచి 38కు చేరుకోనుంది. సుప్రీంకోర్టు చట్టం--1956ను సవరిస్తూ ఇందుకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం శనివారం జారీ చేసింది. దీంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలుపుకుని మొత్తం జడ్జీల సంఖ్య గతంలో 34 ఉండగా ఇకపై 38కి పెరగనుంది. కోర్టుల్లో ఏళ్లుగా పేరుకుపోతున్న కేసుల భారాన్ని తగ్గించి సామాన్యులకు సత్వర న్యాయం అందించే లక్ష్యంతోనే ప్రభుత్వం జడ్జీల పెంపు నిర్ణయం తీసుకుందని న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఆదివారం 'ఎక్స్'లో చెప్పారు. తాజా

- మిగతా 2వ పేజీలో

# బాలికలదే పైచేయి

## ఎప్‌సెట్ ఫలితాలు విడుదల చేసిన కె.కేశవరావు

- ఇంజనీరింగ్ టాపర్ రుషి.. టాప్-10లో ఇద్దరు ఏపీ విద్యార్థులు
- గతేడాది కన్నా పెరిగిన అర్హత... వారంలోనే ఫలితాల వెల్లడి
- ఇంజనీరింగ్‌లో 73.36%, అగ్రి, ఫార్మసీలో 86.27% మందికి అర్హత

**హైదరాబాద్, మే 17 (ప్రజాతీర్పు):**

రాష్ట్ర ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఈఏపీసెట్)కు హాజరైన విద్యార్థుల్లో అత్యధిక మంది అర్హత సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన ఎం.రుషి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. మూసాపేటకు చెందిన అన్షుల్ రెండో స్థానంలో, ఆంధ్రప్రదేశ్ పులివెందులకు చెందిన ఎం.వంశీధర్ రెడ్డి మూడో స్థానం దక్కించుకున్నారు. ఇంజనీరింగ్‌లో 73.36 శాతం, అగ్రికల్చర్,



మల్లాడి రుషి ఇంజనీరింగ్ (1వ ర్యాంకు) | అన్షుల్ ఇంజనీరింగ్ (2వ ర్యాంకు) | సాయి నిఖిత్ ఇంజనీరింగ్ (5వ ర్యాంకు)

ఫార్మసీలో 86.27% మంది ఉత్తీర్ణులయ్యారు. రెండు విభాగాల్లోనూ బాలికలదే పైచేయిగా ఉంది. ఈఏపీసెట్ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా మే 4 నుంచి 11 వరకూ సీబీటీ విధానంలో

- మిగతా 2వ పేజీలో




# సహకారమే మన బలం

## కీలక రంగాల్లో పరస్పరం సహకరించుకుందాం

- భారత ప్రధాని మోదీ, స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ నిర్ణయం
- బంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయం

గోథెన్‌బర్గ్: సహకారమే మన బలమని భారత ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మోదీ ఆదివారం స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టర్సన్‌తో సమావేశమ్యారు. ఇరుదేశాల మధ్య సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని ఈ సందర్భంగా ఇరుదేశాలు అంగీకరించాయి. భారత్-ఈయూ

- మిగతా 2వ పేజీలో




# తుపానుకు ముందు ప్రశాంతత

### ఇరాన్‌పై భీకర దాడులు తప్పవని ట్రంప్ సంకేతాలు

వాషింగ్టన్: ఇరాన్‌ను ఎలాగైనా తమ దారికి తెచ్చుకునేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై కొన్ని రోజులుగా సైనిక చర్యలు చేపట్టకపోవడాన్ని 'తుపానుకు ముందు ప్రశాంతత'గా ట్రంప్

- మిగతా 2వ పేజీలో




2వ

# సీఎన్జీ ధర రూపాయి పెంపు

- దేశరాజధానిలో కిలో 80.97,
- హైదరాబాద్‌లో 97కు చేరిన ధర
- 48 గంటల్లో 2 సార్లు పెంచిన కేంద్రం
- భారాన్ని ప్రభుత్వం, ఆయిల్ సంస్థలే మోస్తున్నాయి: కేంద్రమంత్రి రిజిజు



# నేటి నుండి ఉప్పల్ రింగ్ రోడ్ మూసివేత

**(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)**

ఉప్పల్‌నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల కోసం మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు రామంతాపూర్ లేదా హబ్సిగూడ నుండి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు పిస్తా హౌస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక నుండి బీరప్పగడ్డ మీదుగా వరంగల్ జాతీయ రహదారిని చేరుకునే విధంగా ఆంక్షలు నాగోల్, ఎల్బీనగర్ వైపు నుండి వరంగల్ వెళ్ళే వాహనాలు

- మిగతా 2వ పేజీలో



# నేటి నుండి ఉప్పల్ రింగ్ రోడ్ మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

హయాత్‌నగర్ మీదుగా పెద్ద అంబర్‌పేట్ వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు పైనుండి లేదా సర్వీస్ రోడ్డు మార్గాన ఘట్కేసర్ వద్ద వరంగల్ జాతీయ రహదారికి చేరుకోవాల్సి ఉంటుంది పీర్జాదిగూడ వైపు నుండి సికింద్రాబాద్ వెళ్లే వాహనాలు ఉప్పల్ జంక్షన్ రాకముందు ఉన్న లక్ష్మారెడ్డి కాలనీ మీదుగా వెళ్లి ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న మాస్టర్ చెఫ్ రెస్టారెంట్ చేరుకొని, అక్కడ యూ టర్న్ తీసుకుని సికింద్రాబాద్ వైపు వెళ్ళాల్సి ఉంటుంది పీర్జాదిగూడ నుండి నాగోల్ వెళ్లాలంటే ఉప్పల్ భగాయత్ లేఔట్ ద్వారా చేరుకోవాల్సి ఉంటుంది, నాగోల్ నుండి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు కూడా భాగాయత్ మీదుగా వెళ్ళాల్సి ఉంటుంది. హుబ్సిగూడ నుండి నాగోల్ వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి ఆంక్షలు లేవని వివరించారు.

# బాలికలదే పైచేయి

(మొదటి పేజీ తరువాయి)

జరిగాయి. ఆదివారం ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. వి. బాలకిష్టారెడ్డి నేతృత్వంలో జేఎన్‌టీయూహెచ్ ప్రాంగణంలో పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో 2,10,766 మంది రిజిస్టర్ చేసుకోగా, 1,97,242 మంది పరీక్ష రాశారు. 1,44,704 మంది అర్హత సాధించారు. అగ్రి, ఫార్మా సెట్‌కు 90,977 మంది దరఖాస్తు చేస్తే, 84,954 మంది పరీక్ష రాశారు. వీరిలో 73,294 మంది అర్హత సాధించారు. ఇంజనీరింగ్‌లో బాలురు 84.70 శాతం మంది అర్హత సాధిస్తే, బాలికలు 86.76 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన, జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్సలర్ ప్రొ. టీకే రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ.వెంకటేశ్వరరావు, మండలి వైస్ చైర్మన్లు ప్రొ. ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కే మహమ్మూద్ పాల్గొన్నారు.

### వారంలో కౌన్సెలింగ్ షెడ్యూల్

ఎప్‌సెట్ ఫలితాలు వెల్లడవ్వడంతో కాలేజీల్లో ప్రవేశానికి కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ఈ నెలాఖరు నుంచి మొదలు పెడుతున్నట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.బాలకిష్టారెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.16 లక్షల ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 70 శాతం సీట్లను కన్వీనర్ కోటా కింద భర్తీ చేస్తారు. మిగతా సీట్లను యాజమాన్య కోటాలో భర్తీ చేస్తారు. ఏపీ విద్యార్థులు టాపర్లుగా నిలిచినప్పటికీ కౌన్సెలింగ్‌లో వారికి అవకాశం లేదని అధికార వర్గాలు తెలిపాయి.

### కన్వీనర్ అసలు హీరో

కేవలం వారం రోజుల్లోనే ఎప్‌సెట్ ఫలితాలు విడుదల చేయడం మామూలు విషయం కాదని ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అన్నారు. అదీ ఎలాంటి చిన్న పొరపాట్లు లేకుండా, ఎలాంటి సమస్యలు రాకుండా ప్రశాంతంగా ఫలితాలు వెల్లడించడం అభినందనీయమన్నారు. పరీక్షల్లో ర్యాంకులు తెచ్చుకున్న విద్యార్థులే కాదు... సెట్ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్ రెడ్డి కూడా హీరోనే అని కొనియాడారు.

# సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 38కు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్డినెన్స్‌కు సంబంధించిన బిల్లును రానున్న వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. ఇందుకు సంబంధించిన బిల్లు ముసాయిదాను ఈ నెల 5వ తేదీన కేంద్ర కేబినెట్ ఆమోదించిందని ఆయన వివరించారు. సుప్రీం జడ్జీల సంఖ్యను పెంచేందుకు వీలు కల్పించే తొలి చట్టం 1956లో రూపుదిద్దుకుంది. అప్పట్నుంచి అవసరాలకు అనుగుణంగా న్యాయమూర్తుల సంఖ్యను పెంచుతూ వస్తున్నారు. చివరిగా 2019లో జడ్జీల సంఖ్యను 30 నుంచి 34కు పెంచారు.

# సీఎన్జీ ధర రూపాయి పెంపు

దేశరాజధానిలో కిలో 80.97..

హైదరాబాద్‌లో 97కు చేరిన ధర

48 గంటల్లో 2 సార్లు పెంచిన కేంద్రం

భారాన్ని ప్రభుత్వం, ఆయిల్ సంస్థలే మోస్తున్నాయి: కేంద్రమంత్రి రిజిజు




న్యూ ఢిల్లీ, మే 17: సీఎన్జీ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం మరోసారి షాక్ ఇచ్చింది. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్జీ) కిలోకు రూ. 1 పెంచింది. ఈ పెంచిన ధరలు ఆదివారం ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. 48 గంటల్లోనే సీఎన్జీ ధరలు పెంచడం ఇది రెండోసారి. మే 15న సీఎన్జీ ధరలతో పాటు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను కూడా ప్రభుత్వం పెంచింది. గడిచిన రెండురోజుల్లో సీఎన్జీపై రూ. 3 పెరిగింది. దీంతో సీఎన్జీ ధర హైదరాబాద్‌లో రూ.97కు చేరింది. ఢిల్లీలో రూ. 80.09గా ఉంది. స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ నుంచి నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు, గ్యాస్‌కు సరఫరాలకు ఇబ్బందులు తప్పడం లేదు. పశ్చిమా సియా ఉద్రిక్తతలు ఇదేవిధంగా కొనసాగితే ముడిచమురు ధరలు దీర్ఘకాలం పాటు అధికంగా కొనసాగే అవకాశం ఉంది. దీంతో మరోమారు పెట్రోల్, డీజిల్‌తోపాటు సీఎన్జీ ధరలు కూడా మరింత పెరిగే అవకాశం ఉంది. కాగా ధరల పెంపుపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచ వ్యాప్తంగా పలుదేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 20 శాతం నుంచి 100 శాతం వరకు పెరిగాయని, భారత్‌లో మాత్రం పెట్రోల్‌పై కేవలం 3.2 శాతం, డీజిల్‌పై 3.4 శాతం మాత్రమే ధరలను కొద్దిగానే పెంచామని తెలిపారు. మిగతా భారాన్ని ప్రభుత్వం, ఆయిల్ సంస్థలు మోస్తున్నాయన్నారు.

# మళ్లీ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి సంబంధించిన ప్రోగ్రాంలో కేటీఆర్ పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో జరిగిన ఈ సమావేశంలో కేటీఆర్ పలు అంశాలపైన వివరంగా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరం పూర్తిగా సంక్షోభంలోకి జారుకున్నదన్నారు. కనీస పౌర సదుపాయాలు కూడా నిర్వహించలేని దుస్థితిలోకి నగరం వెళ్లిందని విమ ర్శించారు. ఉన్న నగరాన్ని వదిలేసి ఫ్యూచర్ సిటీ పేరుతో రేవంత్‌రెడ్డి వృథా ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉన్న నగర నిర్వహణ చేయడం చేతగాని రేవంత్‌రెడ్డి, ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారాంతాల్లో, సెలవు రోజుల్లో బుల్డోజర్లను పేదల ఇండ్ల పైకి పంపిస్తూ రెండున్నర సంవత్సరాల పాటు వేలాది మంది ఇండ్లను కూల్చివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం చేపడితే, కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్న రోడ్లు, అండర్ పాస్ లు, ఫ్లైఓవర్లు గత ప్రభుత్వ చొరవతో, కృషితో వచ్చినవే అని వాటి వెనుక ఎంత శ్రమ, ఎంత నిబద్ధత ఉన్నదో గుర్తించాలని ప్రజలను కేటీఆర్ కోరారు. ముఖ్యమంత్రి, అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో, స్థానిక ఎమ్మె ల్యే సుధీర్‌రెడ్డి చొరవతో వేల కోట్ల నిధులతో ఎల్బీనగర్ నియోజకవర్గం రూపురేఖలను మార్చారని అభినందించారు. గత ప్రభుత్వం లో కేసీఆర్ పేదలకు అండగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన విషయాలను.. గతంలో ఉన్న ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మి, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వంటి అనేక అంశాల గురించి ప్రస్తుతం ప్రజలకి తెలియజెప్పాల్సిన అవసరం ఉన్నదన్నా రు. గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రతి సంక్షే మ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ఆపివేసిందని, మరోవైపు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించకుండా అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్నదని మండిపడ్డారు. రెండున్నర సంవత్సరాల పాటు అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. గత ప్రభుత్వం 'తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్'(టిమ్స్) పేరుతో ఆస్పత్రుల నిర్మాణానికి చర్యలు చేపడితే... ప్రస్తుతం గడ్డిఅన్నారంలో జరుగుతున్న నిర్మాణం పూర్తిగా స్తంభించిపోయిందన్నారు. త్వరలోనే ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆధ్వర్యం లో టిమ్స్ ఆస్పత్రి భవన నిర్మాణంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా భారీ ధర్నాను చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. ఇక ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)(ఓటర్ల వడపోత) కార్యక్ర మానికి సంబంధించి పార్టీ తరఫున గుర్తించిన బూత్ లెవెల్ ఏజెంట్లు నిబద్ధతతో, పట్టుదలగా పనిచేయాలన్నారు. తమ పరిధిలో ఉన్న... తమ బూత్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క ఇంటికీ వెళ్లి ఎవరి ఓటు కూడా అన్యాయంగా తొలగించకుండా చూడాలని సూచించారు. కచ్చితంగా హైదరాబాద్ నగరంలో రాను న్న కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధిస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేసిన కేటీఆర్, ఆ దిశగా ప్రతి కార్యకర్త ఇప్పటి నుంచే కృషి చేయాలన్నారు. ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడంతోపాటు సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ప్రజలను జాగృతం చేయాలని సూచించారు. కచ్చితంగా పార్టీ శ్రేణులు ఈ దిశగా బలంగా కృషి చేస్తే రానున్న అన్ని ఎన్నికల్లో మన పార్టీ ఘనమైన విజయాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగరానికి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సహకారమే మన బలం

(మొదటి పేజీ తరువాయి)

వ్యూహాత్మక భాగస్వామ్యం, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం స్ఫూర్తితో తమ ప్రజల ప్రయోజనం కోసం కొత్త అవకాశాలను అన్వేషించాలని నిర్ణయించారు. వ్యాపారం, వాణిజ్యం, టెక్నాలజీ, రక్షణ సహా కీలక రంగాల్లో పరస్పర సహకారంపై సంప్రదింపులు జరిపారు. సహకారమే మన బలమని ఉద్ఘాటించారు. రెండో రోజుల పర్యటన నిమిత్తం నెదర్లాండ్స్ నుంచి ఆదివారం ఉదయం స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్‌కు చేరుకున్న మోదీకి ఘనస్వాగతం లభించింది. మోదీ గౌరవార్థం ఆయన ప్రయాణించిన విమానానికి స్వీడన్ ఎయిర్‌పోర్స్ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. గోథెన్‌బర్గ్ ఎయిర్‌పోర్టులో మోదీకి స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ సాదర స్వాగతం పలికారు. మోదీకి స్వాగతం పలకడానికి స్వీడన్‌లోని ప్రవాస భారతీయులు తరలివచ్చారు. మోదీ రాకను పురస్కరించుకొని నిర్వహించిన సంగీత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం మోదీ, క్రిస్టర్సన్ మధ్య ప్రతినిధుల స్థాయి భేటీ జరిగింది. ఇరు పక్షాలు ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించారు. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంపొందించడానికి అందుబాటులో ఉన్న నూతన మార్గాలపై చర్చించారు. హరిత పరివర్తన, కృత్రిమ మేధ(ఏఐ), వర్ధమాన సాంకేతికతలు, స్టార్టప్‌లు, సప్లై చైన్లు, రక్షణ, అంతరిక్షం, వాతావరణ చర్యలు సహా ప్రజల మధ్య సంబంధాల విషయంలో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై భారత్, నెదర్లాండ్స్ ప్రత్యేకంగా దృష్టి సారించాయి.

### ప్రధాని మోదీకి 'పోలార్ స్టార్' గౌరవం

ప్రధాని మోదీ స్వీడన్ అత్యున్నత పురస్కారం 'రాయల్ ఆర్డర్ ఆఫ్ పోలార్ స్టార్, డిగ్రీ కమాండర్ గ్రాండ్ క్రాస్'అందుకున్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి చేసిన కృషి, దూరదృష్టి కలిగిన నాయకత్వానికి గుర్తింపుగా ఈ పురస్కారం అందజేసినట్లు స్వీడన్ యువరాణి విక్టోరియా ప్రకటించారని విదేశాంగ శాఖ తెలిపింది.

### భారత్, నెదర్లాండ్స్ మధ్య ఇక వ్యూహాత్మక భాగస్వామ్యం

ద హేగ్: అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో భారత్, నెదర్లాండ్స్ దేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లాయి. ఇకపై ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నెదర్లాండ్స్‌లో పర్యటించారు. ఆ దేశ ప్రధానమంత్రి రోబ్ జెటెన్‌తో సమావేశమయ్యారు. ఇరుదేశాలు మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రక్షణ, అరుదైన ఖనిజాలు సహా కీలక రంగాల్లో పరస్పర సహకారం కోసం 17 ఒప్పందాలపై భారత్, నెదర్లాండ్స్ సంతకాలు చేశాయి. పశ్చిమాసియా పరిణామాలపై ఇద్దరు ప్రధానమంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన సరఫరాలో అంతరాయాల వల్ల ప్రపంచదేశాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. భేటీ తర్వాత వారిద్దరూ ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# రైతులకు ధోఖా

(మొదటి పేజీ తరువాయి)



ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు బ్యాంకు ల్లో డీఫాల్టర్లుగా మారారని దుయ్యబట్టారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా తో మాట్లాడారు. ధాన్యం సేకరణకు ప్రతి పైసా కేంద్రమే ఇస్తుందని, అయినా రైతు ల నుంచి వడ్లు పూర్తిస్థాయిలో ఎందుకు కొనుగోలు చేయడం లేదని రాష్ట్రాన్ని ప్రశ్నించారు. యూపీఏ హయాంలో వరికి మద్దతు ధర క్వింటాకు రూ.1,300 ఉండగా, మోదీ సర్కార్ రూ. 2,360కు పెంచిందన్నారు. ఎకరాకు కనీసం రూ. 6 వేలు లాభం చేకూరేలా పత్తికి కూడా మద్దతు ధరను క్వింటాకు రూ.8,660కు పెంచిందన్నారు. తెలంగాణలో ఎక్కువగా పండే వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభు త్వం ద్వారా కేంద్రం కొనుగోలు చేస్తే.. పత్తిని కేంద్రమే నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం10 పంటలకు బోనస్ ప్రకటించి కేవలం సన్న వడ్లకు మాత్రమే ఇస్తుందని, అందు లో కూడా సగం మంది రైతులకు చెల్లించడం లేదన్నారు. రైతుల సమస్యలపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి, మంత్రులు ఎదురుదాడికి దిగుతున్నారే తప్ప.. పరిష్కరిం చేందుకు శ్రద్ధ చూపడం లేదన్నారు. మంత్రులు హైదరాబాద్‌కే పరిమితమై ఏసీ గదుల్లో కూర్చొని ప్రెస్, వీడియో కాన్ఫరెన్స్‌లు పెడుతున్నారని, క్షేత్రస్థాయికి వెళ్లడం లేదని విమర్శించారు.

### సన్న బియ్యం పంపిణీలో 60 శాతం వాటా కేంద్రానిదే..

రేషన్ దుకాణాల ద్వారా ఇస్తున్న సన్నబియ్యం పంపిణీలో 60 శాతం వాటా కేంద్రానిదేనని, ప్రతి కిలోకు రూ. 40 ఖర్చు చేస్తుందని మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రైతులను ఆదుకుంటూనే 83 కోట్ల మంది ప్రజలకు 5 కేజీల చొప్పున ఉచితంగా ఇస్తుందని.. ఇది వాస్తవం కాదని రేవంత్‌రెడ్డి చెప్పగలరా? అని ఛాలెంజ్ చేశారు. ప్రపంచంలోనే భారత్ లార్జెస్ట్ ఫ్రీ ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ స్కీమ్ అమలు చేస్తున్నదని, మరే దేశంలో ఇలాంటి పథకం లేదన్నారు. అంతర్జాతీయంగా ఎరువు ల ధరలు పెరిగినా.. అనేక ఏళ్లుగా యూరియాపై ఒక్క రూపాయి పెంచలేదన్నారు. రైతులకు ఎంతో ప్రయోజనం కలిగే ఫసల్ బీమ యోజన పథకాన్ని గత బీఆర్ఎస్ సర్కా ర్ అమలు చేయకపోగా.. కాంగ్రెస్ కూడా అదే మార్గంలో నడుస్తుందని విమర్శించారు.

### సర్‌తో ఆందోళన చెందవద్దు..

ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్) చేపట్టడం ఇప్పుడే మొదటిసారి కాదని, కాంగ్రెస్ హయాంలో పలుమార్లు జరిగిందని మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మృతి చెందిన, డూప్లికేట్ ఓట్లు మాత్రమే తొలగిస్తారని, దీనిపై ఆం దోళన చెందాల్సిన పనిలేదన్నారు. ఒక ఓటు ఒక దగ్గరే ఉండాలి.. తాను బాంబులు వేస్తా.. బ్రహ్మాస్త్రం వేస్తా.. అని రాహుల్‌గాంధీ అప్ప ట్లో అన్నారని, ఆయన అన్నట్లుగానే డూప్లికేట్ ఓట్లను తొలగించాల్సిన అవసరం ఉందన్నా రు. అన్ని రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి.. సర్‌లో ఎన్నికల కమిషన్‌కు సహకరించాలని కోరారు. బూత్ లెవల్ ఆఫీసర్లపై సీఎం రేవంత్ రెడ్డికి నమ్మకం లేదని, రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులకు మతం పేరుతో రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం మీ ఓట్లు తొలగిం చాలని చూస్తోందంటూ స్వయంగా సీఎం వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. 'ఓ బీఆర్ఎస్ లీడర్ ఇవాళ ఒక స్టేట్ మెంట్ ఇచ్చిండు.. కేంద్రం కుట్ర చేయాలని చూస్తోందని? ఆ కుట్ర ఏంటో బయటపెట్టాలన్నారు. 'కేరళ, తమిళనాడులో ఎస్ఐఆర్ చేపడితే బాగా జరిగినట్లు లెక్క.. ఎం దుకంటే అక్కడ బీజేపీ గెలవలేదు కాబట్టి.. బెంగాల్‌లో జరిగితే.. అక్కడ పొరపాటుగా జరిగినట్లు.. ఎందుకంటే అక్కడ బీజేపీ గెలిచింది కాబట్టి.. అదే ప్రచారం ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్నది' అని మండిపడ్డారు. రోహింగ్యాలు, బంగ్లాదేశ్ వాళ్లు ఉంటే వారి ఓట్లను కచ్చితంగా తీసేయాలని, భారతపౌరుడు కాకుండా ఎవరి పేరు ఓటరు లిస్ట్‌లో ఉన్నా.. వెతికి తొలగించాలని ఆయన కోరారు. బెంగాల్‌లో ఓట్లు తొలగిస్తే బంగ్లాదేశీయులకు బాధ ఎందుకు? అక్రమ బంగ్లాదేశీయుల ఓట్లు తొలగిస్తే రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి నొప్పి ఎందుకు వస్తుందన్నారు. ఈసీ ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నం చేసినా.. సీఎంగా ప్రభుత్వ అధికారులను బెదిరించే ప్రయత్నం చేసినా ఊరుకోమన్నారు.

### పెట్రోల్‌పై వ్యాట్ ఎందుకు తగ్గించరు

మోదీ విజ్ఞప్తితో అనేక రాష్ట్రాలు పెట్రోల్‌పై వ్యాట్ తగ్గించినా.. తెలంగాణ ప్రభు త్వం ఎందుకు తగ్గించలేదన్నారు. దేశంలోనే అత్యధికంగా చమురుపై ట్యాక్స్ వేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, కేంద్రాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. పశ్చిమాసియాలో సంక్షోభం వల్ల దాదాపు అన్ని దేశాలు పెట్రో ఉత్పత్తులపై 100 శాతం ధరలు పెంచాయని, దీన్ని అర్థం చేసుకోకుండా కేంద్రంపై విమర్శలు చేయడం విపక్షాలకు తగదని కిషన్‌రెడ్డి హితవు పలికారు.

# తుపానుకు ముందు ప్రశాంతత

(మొదటి పేజీ తరువాయి)




ఇరాన్‌కు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. వైమానిక దాడులను పునఃప్రారంభించేందుకు ఉన్నతాధికారులతో ట్రంప్ చర్చలు జరుపుతున్నట్లు వార్తలొచ్చాయి. కృత్రిమ మేధతో సృష్టించిన ఒక ఫొటోను ట్రంప్ తాజాగా సోషల్ మీడియాలో పోస్టుచేశారు. ఈ ఫొటోలో అమెరికాను మళ్లీ గొప్పగా తీర్చిదిద్దడం(మాగా) అని రాసి ఉన్న టోపీని ట్రంప్ ధరించారు. నావికాదళ అడ్మిరల్ ట్రంప్‌కు వెనకాల నిలబడి ఉన్నారు. వెనక ఆకాశం ఉరుములు మెరుపులతో భీకరంగా ఉంది. ఈ ఫొటోను పోస్ట్‌చేసి ట్రంప్ పరోక్షంగా ఇరాన్‌కు ఒక స్పష్టమైన హెచ్చరిక చేశారని యుద్ధరంగ నిపుణులు వ్యాఖ్యానించారు.

### పశ్చిమాసియాలో శాంతికి షరతులే అడ్డంకి

పశ్చిమాసియాలో శాంతి సాధనకు ఓ వైపు కృషి జరుగుతుంటే మరోవైపు అవరోధాలు ఎదురవుతున్నాయి. అమెరికా, ఇరాన్‌ల మధ్య చర్చల్లో ప్రతిష్టంభన పర్వం కొనసాగుతోంది. తమ షరతులకు అంగీకరిస్తే శాశ్వత కాల్పుల విరమణకు అంగీకరిస్తామంటూ అమెరికా కొత్తగా ఐదు షరతులను తెరమీదకు తెచ్చింది. వాటికి ఇరాన్ కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టంచేసింది. ఇరాన్ అణ్వాయుధాలు సొంతం చేసుకునేందుకు ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించబోమని అమెరికా పలుమార్లు తేల్చిచెప్పింది. ఇరాన్ వద్దనున్న 400 కిలోల శు ద్ధిచేసిన యురేనియంను తమకు అప్పగించాలని చర్చల సందర్భంగా ట్రంప్ సర్కార్ షరతు విధించింది. మరో షరతు ఏమిటంటే.. ఇరాన్ అణు కర్మాగారాల్లో కేవలం ఒక సముదాయం మాత్రమే పనిచేస్తూ ఉండాలి. మిగిలినవి మూసివేయాలి. క్షిపణి నిల్వలను గణనీయంగా తగ్గించుకోవాలని డిమాండ్ చేస్తోంది. అలాగే ఇన్నాళ్లూ అమెరికా ఆంక్షలు, విధానపరమైన నిర్ణయాల వల్ల తీవ్రంగా నష్టపోయామని, అందుకు తమకు పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. కానీ, అమెరికా ఒప్పుకోవడం లేదు. యుద్ధాన్ని ముగించడానికి అంకితభావంతో చర్చలు జరపాలన్న ప్రతిపాదనకు అమెరికా నిర్దిష్ట హామీని ఇవ్వడంలో విఫలమైందని ఇరాన్ మీడియా ఆదివారం వెల్లడించింది.

# కేరళ సీఎంగా నేడు సతీశన్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు హాజరయ్యే అవకాశముండటంతో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. కాబోయే సీఎం సతీశన్ శనివారం సాయంత్రం రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కలిసి మంత్రివర్గం జాబితాను అందజేశారు. నేడు జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా వాద్రా హాజరు కానున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరుకానున్నారు. తమిళనాడు సీఎం విజయ్ జోసెఫ్ వచ్చే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. తన మంత్రివర్గంలో సీనియర్ నేతలు రమేశ్ చెన్నితాల, కె. మురళీధరన్, కేపీసీసీ చీఫ్ సన్నీ జోసెఫ్, ఏపీ అనిల్ ఉంటారని కాబోయే సీఎం సతీశన్ చెప్పారు. దీంతో, సీఎం కుర్చీ కోసం పోటీ పడిన చెన్నితాల కేబినెట్‌లో చేరే అవకాశం లేదంటూ వచ్చిన వార్తలకు ఫుల్‌స్టాప్ పడింది. ఈసారి కేబినెట్‌లోకి 14 మంది కొత్తముఖాలకు అవకాశం కల్పించనున్నారు. అసెంబ్లీ స్పీకర్ పోస్టుకు మరో సీనియర్ నేత టి.రాధాకృష్ణన్‌ను ఎంపిక చేసినట్లు సతీశన్ చెప్పారు. ఐయూఎంఎల్ నేతలు పీకే కున్హాలికుట్టి, ఎన్.షంషుద్దీన్, కేఎం షాజీ, పీకే భాస్కర్, వీఈ అబ్దుల్ గఫూర్, ఆర్ఎస్‌పీ నేత శిబూ బేబీ జాన్, కేరళ కాంగ్రెస్ నేత మోన్స్ జోసెఫ్, కేరళ కాంగ్రెస్(జాకబ్) నేత అనూప్ జాకబ్‌లకూ కేబినెట్ బెర్త్ ఖారారైంది. సీఎంగా సతీశన్ బాధ్యతలు చేపట్టక మునుపే మంత్రి పదవులకు ఎంపిక, అధికార పంపిణీ, అధిష్టానం నిర్ణయాలపై అంతర్గత అసమ్మతి రగులుతోంది. సీఎంగా సతీశన్‌ను ఎంపిక చేయడం వెనుక కూటమి భాగస్వామ్య పక్షం ఐయూఎంఎల్ ఒత్తిళ్లున్నాయని నాయర్ సేవా సమాజం(ఎన్ఎస్ఎస్) ప్రధాన కార్యదర్శి సుకుమారన్ ఆరోపించారు. కూటమిలో ఎస్ఎన్‌డీపీ ప్రధాన కార్యదర్శి వెల్లప్పల్లి నటేశన్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమికి చెందిన స్వతంత్ర ఎమ్మెల్యే మణి కప్పన్ సంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కారు. కేబినెట్ కూర్పులో రొటేషన్ విధానాన్ని ప్రతిపాదించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.




## దోమల నివారణ మందు (ఫాగింగ్)ను పిచికారి చేసి దోమల నుండి విముక్తి కల్పించండి

### మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు

**(పగడాల రామారావు. ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 17**

గార్ల స్థానిక మేజర్ గ్రామపంచాయతీ లో దోమల సమస్య రోజురోజుకు పెరుగుతుంది అనిదోమల బెడద నుండి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్న స్థానిక మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు గ్రామపంచాయతీలో కొన్ని చోట్ల చెత్తాచెదారం పేరుకుపోయి, నీరు నిలువ ఉండటం వలన దోమలు పెరగటం , మురుకు నీరు వలన దుర్గంధం వస్తుందని, దీనివలనచిన్న పెద్ద అనే తేడా లేకుండాటైఫాయిడ్ మలేరియాజ్వరాలు ,ఇతర వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి అవి వ్యాప్తి చెందకుండా చెత్తను , మురుగునీటిని వెంటనే తొలగించాలని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొనితగిన రక్షణ చర్యలు తీసుకోవాలనిదోమల నివారణ మందులు (ఫాగింగ్) పిచికారీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సమస్యపై స్థానిక పంచాయతీ పాలకవర్గం, సంబంధిత అధికారులుచర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేత

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 17**

నిర్మల్ జిల్లా కుబీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మెడల్స్ కుబీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఆదివారం.విద్యవిజయోత్సవం'పేరుతో కార్యక్రమంజరిగింది.ఈసందర్భంగా వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ,కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ విద్యా వారోత్సవాల్లో,మార్చి 2026లో జరిగిన వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గుర్తించి సత్కరించారు.కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్ చేతుల మీదుగా మెడల్స్ అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ సునీల్ కుమార్ మాట్లాడుతూ,విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి కృషి, చేయాలని సూచించారు. నిరంతరసాధన,క్రమశిక్షణతోనే విజయం సాధ్యమని ఆయన విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హన్మంత్ రావ్, శేఖర్, శివరాజ్,అశోక్, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, అధ్యాపకులు,అభిప్రాయపడ్డారు.విద్యార్థులు తమ చదువుతో పాటు ఇతర రంగాలలోకూడారాణించాలనితద్వారా వ్యక్తిత్వ వికాసం సాధించాలని ప్రిన్సిపల్ సూచించారు.ఈవిజయోత్సవం,విద్యార్థులకు స్ఫూర్తిని నింపిందని,భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో చదువుతారని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు, కిసర,మేడ్చల్ జిల్లా) మే 17**

మేడ్చల్ జిల్లా మేడ్చల్ నియోజకవర్గం కీసర మండలం గోధుమకుంట గ్రామానికి చెందిన వంగేటి రాఘవ రెడ్డికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.36 వేల చెక్కును, ఎలిఫెంట్ కాలనీకి చెందిన అరుణ శ్రీకు మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోధుమకుంట మాజీ సర్పంచ్ అకిటి మహేందర్ రెడ్డి, వి. మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో జస్టిస్ చంద్రయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్,మే 17(ప్రజా తీర్పు ప్రతినిధి)**

హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య అనారోగ్యంతో కన్నుమూశారు.ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ డీసీసీ అధ్యక్షులు,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హైదరాబాద్‌లోని న్యాయమూర్తి చంద్రయ్య నివాసానికి వెళ్లి,ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.న్యాయమూర్తిగా, హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ చంద్రయ్య సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కొనియాడారు.

# చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే రౌడీషీట్లు ఓపెన్ చేసి పీడీ యాక్ట్ అమలు చేస్తాం




### పోలీస్ కమిషనర్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 17**

ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో హమాలీవాడ పోచమ్మ గుడి ప్రాంతంలో శనివారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పర్యవేక్షణలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపీఎస్, ఎసీపీ ఆర్.ప్రకాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గంజాయి అక్రమరవాణా,నిల్వ, సరఫరాపై ప్రత్యేక నిఘా,నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అనుమానాస్పద ప్రాంతాలు,ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ కాలనీ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉన్నప్పుడు డయల్-100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే వెంటనే స్పందిస్తామని తెలిపారు.నేరాల నియంత్రణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.సీపీ మాట్లాడుతూ, గతంలో రాత్రివేళల్లో పోలీసులు పిలిస్తే ప్రజలు దూరంగా వెళ్లిపోయేవారని, ప్రస్తుతం పోలీసుల పిలుపుకు స్పందించి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావడం ఆనందంగా,ఉందన్నారు.

ప్రజలు పోలీసులతో మాట్లాడడం,వారి విధులను అర్థం చేసుకోవడం మంచి పరిణామమని తెలిపారు.ప్రజలు, పోలీసుల మధ్య సమన్వయం బలపడితే సమాజంలో నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు.ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ఇళ్లు అద్దెకు ఇచ్చినా లేదా పనుల్లో పెట్టుకున్నా వారి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించాలని కోరారు.కొందరు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి నేరాలకు పాల్పడుతున్న సందర్భాలు ఉన్నాయని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని,షీ టీమ్‌లు,భరోసా సెంటర్లు నిరంతరం పనిచేస్తున్నాయని సీపీ తెలిపారు. మహిళలు వేధింపులు,హింసకు గురైతే వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు. అవసరమైతే షీ టీమ్ సిబ్బందిని పంపించి సహాయం అందిస్తామని చెప్పారు.భయరహిత,ప్రశాంత వాతావరణం కల్పించడం పోలీస్ శాఖ బాధ్యత అన్నారు.గంజాయి వంటి మాదకద్రవ్యాలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి యువతను వ్యసనాలకు గురిచేస్తున్నారని,ఇది చట్టవిరుద్ధమైన చర్య అని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా,నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రౌడీషీట్లు ఓపెన్ చేసి పీడీ యాక్ట్ అమలు చేస్తామని స్పష్టం చేశారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, వ్యసనాలకు గురైన వారికి ప్రభుత్వ సహకారంతో మెడికల్ కళాశాలలో ప్రత్యేక డీ-అడిక్షన్ వార్డులు ఏర్పాటు చేసినట్లు,తెలిపారు.అవసరమైతే అలాంటి వారిని చికిత్స కోసం అక్కడికి పంపిస్తామని పేర్కొన్నారు.రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో పోలీస్ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మత సామరస్య వాతావరణంలో శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ ఐపీఎస్, ఏసీపీ ఆర్.ప్రకాష్, సీఐలు ప్రమోద్ రావు, రమణమూర్తి,ఆకుల అశోక్,మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సత్యనారాయణ, ఎస్సైలు,కార్పొరేటర్లు నల్ల శంకర్,పూదరి ప్రభాకర్,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



## క్రీ, శే, మహేష్ జ్ఞాపకార్థం మహేష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 17**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక తిలక్ స్టేడియంలో వన్ గ్రౌండ్ లో స్టిల్ ఫోటో స్టూడియో యజమాని, ఫోటో గ్రాఫర్ క్రి. శే. అడిచేర్ల మహేష్ జ్ఞాపకర్థం నిర్వహిస్తున్న మహేష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు, ముందుగా అడిచేర్ల మహేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్,మాట్లాడుతూ..అడిచేర్ల మహేష్,జ్ఞాపకార్థం ఏటా క్రికెట్ లీగ్‌ను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల. ప్రవీణ్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు మత్తమారి రాయమల్లు, నిచ్చకొల వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేగుంట రాజలింగు, టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు..



## ప్రజాస్వామ్యంలో అత్యున్నత స్థాయికి ఎదిగే అవకాశం ఇచ్చింది కేవలం రాజ్యాంగం

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 17**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్నామ స్మరణ కార్యక్రమని సామజిక సేవా కార్యకర్తల గంగాధర మధుసూదన్, శాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్.ఎం.పి మరియు పి.ఎం.పి వైద్య సంఘాల నాయకులు,గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ?రాజ్యాంగం - సామాన్యుడి ఆయుధం ?ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛా సమానత్వాలను అందించిందని కొనియాడారు. సామాన్య పౌరుడు కూడా ప్రజాస్వామ్యంలో అత్యున్నత స్థాయికి ఎదిగే అవకాశం కేవలం రాజ్యాంగం వల్లే సాధ్యమైందని వారు పేర్కొన్నారు. ?



## ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

### విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 17(ప్రజాతీర్పు ) :**

ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, జిల్లాలో విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారని అన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తోందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యాబోధన అందిస్తున్నారని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ బడుల్లోనే విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నానని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి అనేక మంది ప్రపంచస్థాయిలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, పాటలు, యానిమేషన్, డాన్స్, పెయింటింగ్ వంటి రంగాల్లోనూ ప్రతిభ కనబర్చాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఈ ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారని, ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఏసీజీఈ పరమేశ్వర్, అధికారులు, ఎంఈఓలు, విద్యార్థులు, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# హంపోలి గ్రామంలో చెరువు మరమ్మత్తుల పనులకు శ్రీకారం




### రూ.39.50 లక్షల ఇరిగేషన్ నిధులతో పనుల ప్రారంభం

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 17**

**నిర్మల్ జిల్లా లోని కుభీర్**

మండలంలోని హంపోలి గ్రామంలో రూ.39.50లక్షల ఇరిగేషన్ నిధులతో చేపట్టనున్న చెరువు మరమ్మత్తుల పనులను ముఖ్య అతిథిగా,ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ గారు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు మాట్లాడుతూ,గ్రామీణాభివృద్ధిలో చెరువుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ముఖ్యంగా పంట సాగు, వ్యవసాయ అవసరాల కోసం చెరువులు గ్రామాలకు జీవనాధారమని,పేర్కొన్నారు.చెరువులు నిండుగా ఉండడం వల్ల భూగర్భ జలాలు పెరిగి బోర్లు, బావుల్లో నీటి మట్టాలు మెరుగుపడతాయని తెలిపారు.గ్రామ ప్రజలందరూ ఏకమై చెరువులను పరిరక్షించుకోవాలని, చెరువుల ఆక్రమణలు, కాలుష్యాన్ని నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయనపిలుపునిచ్చారు.ప్రభుత్వం రైతులకు సాగునీటి సౌకర్యాలు మెరుగుపడేలా ప్రత్యేక,దృష్టితోపనిచేస్తోందని గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చేపడుతున్న ఇటువంటి అభివృద్ధి పనులు రైతులకు, గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.చెరువు మరమ్మత్తుల పనులు పూర్తయితే సాగునీటి సమస్యలు తగ్గడంతో పాటు పంటల ఉత్పత్తి కూడా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోస్థానిక ప్రజాప్రతినిధులు,ఇరిగేషన్ శాఖ అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తా..

- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు..
- అక్కేపల్లి చెరువును పరిశీలించిన మంత్రి అడ్లూరి..



**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే 17**

ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగనీరు అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఇందులో భాగంగా నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులను ఏడాదిలోపు పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

ఆదివారం ధర్మపురి మండలం లోని అక్కేపల్లి చెరువును మంత్రి లక్ష్మణ్ కుమార్ ఇరిగేషన్ అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాగితాలకే పరిమితమైన అక్కేపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు రోల్లవాగు ప్రాజెక్టు, వెల్గటూర్ ఎత్తిపోతల పథకం, పత్తిపాక రిజర్వాయర్ పనులను పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి వెల్లడించారు. అక్కేపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు నియోజకవర్గంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని కలవడం జరిగిందని, ఇందుకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారిని కలవడం జరిగిందని మంత్రి వివరించారు. ఏడాదిలోపు పెండింగ్ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు మంత్రి వివరించారు.

అక్కేపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిర్వహించే ఏజెన్సీ పనిచేయకపోవడంతో వారి స్థానంలో కొత్త ఏజెన్సీకి అవకాశం కల్పించినట్లు మంత్రి వివరించారు. అక్క పెల్లి రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభించి రైతుల సూచనలు మేరకు నియోజకవర్గంలోని 5వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో రోల్ల వాగు ప్రాజెక్టుకు అటవీ శాఖ అనుమతి లేకుండానే పనులు ప్రారంభించారని మంత్రి ఆరోపించారు. ప్రాజెక్టు అంచనాలు పెంచి రైతులకు ఒక ఎకరానికి సైతం నీళ్లు ఇవ్వలేదని మంత్రి అన్నారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు అటవీ శాఖ అనుమతులు సాధించి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. వచ్చే గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం మొదటి విడతగా రూ. 118 కోట్లు విడుదల చేసిందని ఇందుకు సంబంధించిన పనుల టెండర్లు త్వరలోనే పూర్తి అవుతాయని మంత్రి తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సమన్వయం చేసుకొని పుష్కరాల పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు.



## ఖానాపూర్‌లో అంబేద్కర్ సంఘం మండల ఆడహాక్ కమిటీ ఎన్నిక

**ఖానాపూర్,మే 17(ప్రజా తీర్పు ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విశ్రాంతి భవనంలో మండల ఆడహాక్ కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్‌గా మేస సతీష్, కో-కన్వీనర్లుగా బొమ్మెన రాజ్‌కుమార్,నిట్ట రవిని ఎన్నుకున్నారు. అలాగే పట్టణ కమిటీకి చుక్కల నరేష్, నేరెళ్ల విక్రాంత్, గుడిమందుల శ్రీహరిలను ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నికైన నాయకులను సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మేస సతీష్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో సమాజ అభివృద్ధి కోసం పనిచేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో త్వరలోనే పూర్తి స్థాయి గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి అంబేద్కర్ సంఘాన్ని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సామాజిక న్యాయం,సమానత్వం, విద్యా అభివృద్ధి, యువతకు చైతన్యం వంటి అంశాలపై సంఘం ప్రత్యేక దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు ద్యావతి రాజేశ్వర్, జన్నారం శంకర్, నేత శ్యాం, దాసరి రాజన్న, దాసరి రాజేశ్వర్, అంబేద్కర్,మ్యాదరి రాజేశ్వర్,నవీన్, శిరీష్, లింగేష్,మురళి తదితరులు పాల్గొన్నారు.





## విద్య ద్వారానే సమాజ వికాసం..

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 17.**

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం పాల్గొన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన మరియు ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండడానికి నాణ్యమైన భోజనం అందించాలని నిర్ణయించినట్లు మంత్రి వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం పూట అల్పాహార పథకం ప్రవేశపెడుతున్నట్లు మంత్రి తెలిపారు. విద్యతోనే సమాజ మార్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారని వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న విద్యార్థులు చదువులో రాణించి మంచి ఫలితాలు సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లాలో పదవ తరగతిలో 98. 88% ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాశాఖ అధికారులను జగిత్యాల జిల్లా ఉపాధ్యాయులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రూ. 8కోట్ల అంచనాతో ప్రతిపాదన లు పంపినట్లు మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించి నగదు పురస్కారాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో పాటు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా సాగాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 17(ప్రజాతీర్పు )**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఆదివారం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, లక్ష్మణచందా మండలంలోని రాచాపూర్, సోన్ మండలం బొప్పారం గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో రిజిస్టర్లను పరిశీలించారు. అన్ని రికార్డులను పకడ్బందీగా నమోదు చేయాలని చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలన్నారు. ధాన్యం నిర్ణీత తేమ శాతానికి రాగానే తూకం వేసి, లారీల ద్వారా గోదాములకు తరలించాలన్నారు. తూకం వేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లో కేంద్రాల్లో నిలువ ఉండకూడదని పేర్కొన్నారు. ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం గంజాల్ గ్రామంలోని రైస్ మిల్లును తనిఖీ చేశారు, రైస్ మిల్లులో ధాన్యం అన్లోడింగ్ అవుతున్న తీరును పరిశీలించారు. అన్లోడింగ్ ప్రక్రియ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలన్నారు. సరిపడినంత మంది హమాలీలతో ఎప్పటికప్పుడు అన్లోడింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుంటూ ఉండాలని తెలిపారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి ఎండ గండం.. ఇప్పటికే ఉడుకుతున్న ఢిల్లీ.. ఎండలు ఇంకా పెరుగుతాయన్న ఐఎండీ

దేశరాజధాని ఢిల్లీ ఇప్పటికే అత్యధిక ఉష్ణోగ్రతలతో అట్టుడికిపోతోంది. ఎండలు మండిపోవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. అలాంటిది రాబోయే రోజుల్లో ఎండలు ఇంకా పెరుగుతాయని ఐఎండీ (భారత వాతావరణ శాఖ) హెచ్చరించింది. సోమవారం నుంచి ఈ వారంమంతా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరనున్నట్లు వెల్లడించింది. అలాగే, భారీగా వడగాడ్పులు వీస్తాయని కూడా హెచ్చరించింది. దీని ప్రకారం.. ఎండలో బయటకు వెళ్లడం అసౌకర్యంగా కాదు.. ప్రమాదకరమే అని నిపుణులు అంటున్నారు. ఇప్పటికే ఢిల్లీలో 40 డిగ్రీలకు పైగా ఎండకాస్తోంది. శనివారం 40.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ వేడినే ఢిల్లీ ప్రజలు తట్టుకోలేకపోతున్నారు.



## కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడికి గ్రామస్తుల ఘన స్వాగతం

**ఖానాపూర్ మే 17 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

నూతనంగా కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా కడం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బొడ్డు గంగన్నకు వారి స్వగ్రామమైన నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కార్యకర్తలు, యువకులు, స్నేహితులు, గ్రామ పెద్దలు కలిసి శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బొడ్డు గంగన్నకు పార్టీ పట్ల ఉన్న నిబద్ధత, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిందన్నారు. ఆయన నాయకత్వంలో కడం మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన బొడ్డు గంగన్న మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు రాజేష్, ఉపసర్పంచ్ లక్ష్మి ఆనంద్,వర్డ్ సభ్యులు ఉదయ్, అంబాజీ, దేశాయి,బదుబాయ్ తుకారాం, ఎణజ అధ్యక్షుడు నర్సయ్య, కార్యకర్తలు ప్రభాకర్, గంగాధర్, నారాయణ, పోషన్న, పాండు, ప్రవీణ్, స్పందన స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే భార్య అనుమానాస్పద మృతి.. మృతదేహాన్ని పెళ్లాడిన వ్యక్తి

రాంచీ: ఒక వ్యక్తికి కాబోయే భార్య అనుమానాస్పదంగా మరణించింది. ఆ మహిళ తండ్రి ఫిర్యాదుపై పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. అయితే అంత్యక్రియలకు ముందు కాబోయే భార్య మృతదేహాన్ని ఆ వ్యక్తి పెళ్లాడాడు. (ఝఅ ఝతీతీఅవం టఋఅఎవవ'ం ఎశీసఎ) జార్ఖండ్‌లోని గిరిడిహ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మనీష్ ముర్ము అనే వ్యక్తికి నాలుగు నెలల కిందట ఒక యువతితో నిశ్చితార్థం జరిగింది. వారిద్దరికి పెళ్లి చేయాలని ఇరు కుటుంబాలు నిర్ణయించాయి.

# అప్పుల రాజకీయం...ఉచితాలు వర్సెస్ ఆర్థిక వాస్తవాలు..!

### భారత సమాఖ్య వ్యవస్థకు కొత్త సవాలు!

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 17**

భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో ఎన్నికల విజయాలు హెడ్‌లైన్స్‌గా మారుతుండవచ్చు, కానీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాల భవిష్యత్తును మాత్రం అవి చేసే 'అప్పులే' శాసిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయాలు ఒక కఠినమైన ఆర్థిక వాస్తవాన్ని ఎదుర్కొంటున్నాయి. అడ్డగోలుగా అప్పులు చేస్తూ ఉచిత సంక్షేమ పథకాలను విస్తరించే రోజులు ముగింపు దశకు చేరుకున్నాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చే కొత్త ప్రభుత్వాలు సిద్ధాంతపరంగా, ఎన్నికల పరంగా భిన్నంగా ఉండవచ్చు. కానీ, ప్రస్తుతం ఈ మూడు రాష్ట్రాలూ ఒకే విధమైన సవాలును ఎదుర్కొంటున్నాయి. ఉత్పాదక వృద్ధిని సాధించకుండా, కేవలం అప్పులపైనే ఆధారపడుతూ ఎంతకాలం ఈ సంక్షేమ భారాన్ని మోయగలవు? అనేది ఇప్పుడు మిగిలిన అతిపెద్ద ప్రశ్న. ఇది కేవలం అకౌంటింగ్‌కు సంబంధించిన సమస్య కాదు; భారత సమాఖ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న అత్యంత కీలకమైన రాజకీయ ఆర్థిక సవాలుగా మారుతోంది.

### సంక్షేమ పథకాలు సామాజిక రక్షణ

గడిచిన కొన్నేళ్లుగా భారతదేశంలోని రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సబ్సిడీలు, నగదు బదిలీలు, ఉచిత విద్యుత్, ఉచిత రవాణా సౌకర్యాలు మరియు భారీ సంక్షేమ గ్యారెంటీల విషయంలో తీవ్రమైన పోటీ నడుస్తోంది. రాజకీయ కోణంలో చూస్తే ఇదంతా అర్థం చేసుకోదగినదే. ఎందుకంటే సంక్షేమ వ్యయం అనేది పేదరికాన్ని, ప్రజల ఇబ్బందులను తగ్గించడంలో సహాయపడింది. ప్రజల కొనుగోలు శక్తిని పెంచడంతో పాటు ఎన్నికల్లో కూటములను,గెలిపించడానికిరాజకీయంగాదోహద పడిందిఅయితే, సమాజంలోని బలహీన వర్గాలకు ఇచ్చే 'సామాజిక రక్షణ'కు మరియు రాష్ట్ర ఆర్థిక నిర్మాణాన్ని దెబ్బతీసే 'శాశ్వత ఆధారపడే తత్వానికి' మధ్య ఉన్న వ్యత్యాసం ఇప్పుడు స్పష్టంగా కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

### తమిళనాడు, కేరళ రాష్ట్రాల భిన్నమైన పరిస్థితులు

ఈ సంక్షేమ నమూనాలో ఉన్న బలాలు మరియు ప్రమాదాలు రెండింటికీ తమిళనాడు ఒక స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తోంది. తమిళనాడుపై భారీ సబ్సిడీల భారం ఉన్నప్పటికీ, ఆ రాష్ట్రం దేశంలోనే అత్యంత పటిష్టమైన పారిశ్రామిక వ్యవస్థను కలిగి ఉంది. మానుఫ్యాక్చరింగ్, ఎగుమతులు, ఆటోమొబైల్ రంగం, ఎలక్ట్రానిక్స్ తయారీ మరియు మౌలిక వసతుల రంగాలలో పెట్టుబడులు ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పెద్ద కొండంత అండగా నిలుస్తున్నాయి. అప్పుల భారం ఎక్కువగా ఉన్నప్పటికీ, పారిశ్రామిక రంగాలు పెద్ద ఎత్తున పనిచేస్తుండటం వల్ల ఆదాయాన్ని సృష్టించే



వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ 9848559863

సామర్థ్యం ఆ రాష్ట్రానికి ఉంది. ఆర్థిక పరిభాషలో చెప్పాలంటే,తమిళనాడు తన బలమైన భవిష్యత్తును నమ్మి అప్పులు చేస్తోంది. మరోవైపు, కేరళ పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. అక్షరాస్యత,ఆరోగ్యం, మరియు మానవాభివృద్ధి సూచీల్లో కేరళ సాధించిన విజయాలు అద్భుతమైనవే అయినప్పటికీ, ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ విదేశీ ద్రవ్యం , సేవా రంగం మరియు ప్రభుత్వ వ్యయంపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది. గత కొన్ని దశాబ్దాలుగా అక్కడ పారిశ్రామిక రంగం ఆశించిన స్థాయిలో విస్తరించలేదు. దీనివల్ల వస్తున్న ఆదాయంలో చాలా భాగం పాత అప్పుల వడ్డీలు కట్టడానికే సరిపోతోంది. సామాజిక బాధ్యతలకు (ఉచితాలకు) అనుగుణంగా ఆదాయ వృద్ధి లేనప్పుడు, కేవలం సంక్షేమమే ధ్యేయంగా నడిచే రాష్ట్రాలు ఆర్థికంగా తీవ్రమైన ప్రమాదంలో పడతాయని కేరళ ఉదాహరణ చెప్తోంది.

### పశ్చిమ బెంగాల్ పరిస్థితి జాతీయ పాఠం

పశ్చిమ బెంగాల్ ఈ రెండింటికీ మధ్యస్తంగా ఇబ్బందికరమైన స్థితిలో ఉంది. ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పెట్టుబడులు మరియు మౌలిక వసతుల కల్పనపై ఖర్చు చేయడానికి ప్రయత్నించినప్పటికీ,ప్రైవేట్ పారిశ్రామిక,పెట్టుబడిదారులలో నమ్మకాన్ని పూర్తిగా పెంపొందించలేకపోయింది. కేవలం రాజకీయ మార్పులు జరిగినంత మాత్రాన దశాబ్దాలుగా సాగిన పెట్టుబడుల కొరతను, బలహీనమైన ఉత్పాదకతను మార్చలేవు. ప్రభుత్వాలు కేవలం రోడ్లు వేసి, పారిశ్రామిక కారిడార్లను ప్రకటిస్తే సరిపోదు; శాశ్వతమైన ఆర్థిక మార్పు రావాలంటే దీర్ఘకాలిక సంస్థాగత విశ్వాసం, భూముల కేటాయింపుల్లో పారదర్శకత, కార్మిక స్థిరత్వం మరియు విధానపరమైన నిరంతరాయత అవసరం. ఇవి నిర్మించడానికి ఏళ్లు పడుతుంది, కానీ చెడగొట్టడానికి ఒక్క నిమిషం చాలు.

### ఎన్నికల ప్రజాకర్షక విధానాలు ఆర్థిక లెక్కల ఘర్షణ

ఈ మూడు రాష్ట్రాల ఉదాహరణ దేశంలోని అన్ని రాష్ట్రాలకూ ఒక పెద్ద పాఠం నేర్పుతోంది. భారతదేశంలో రాష్ట్రాల స్థాయి రాజకీయం ఇప్పుడు ఒక కొత్త దశలోకి ప్రవేశిస్తోంది, ఇక్కడ 'ఎన్నికల ప్రజాకర్షక విధానాలు' మరియు 'ఆర్థిక లెక్కలు' ఒకదానితో ఒకటి ఢీకొంటున్నాయి. ఇక్కడ సమస్య సంక్షేమ పథకాలు కావు, ఎందుకంటే ఏ ప్రజాస్వామ్య సమాజమూ సామాజిక అసమానతలను నిర్లక్ష్యం చేయలేదు. నిజమైన సమస్య ఎక్కడ వస్తుందంటే.. ప్రభుత్వాలు భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచే ఉత్పాదక ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయకుండా, కేవలం అప్పులు తెచ్చి రోజువారీ ఉచిత పథకాలకు ఖర్చు పెట్టడం వల్లే వస్తుంది. అప్పు పరిమాణం పెద్దగా ఉన్నప్పుడు ప్రమాదం కాదు, కానీ ఆ అప్పు భవిష్యత్తులో కొత్త ఆదాయ వనరులను సృష్టించలేనప్పుడే అది అత్యంత ప్రమాదకరంగా మారుతుంది. అందుకే జీడీపీ గణాంకాల కంటే మౌలిక వసతులు, తయారీ రంగం, లాజిస్టిక్స్ మరియు పారిశ్రామిక పెట్టుబడులు అత్యంత ముఖ్యం. ఇవే రాష్ట్రాలు శాశ్వత ఆర్థిక సంక్షోభంలో పడిపోకుండా కాపాడతాయి. ఉత్పత్తి, ఎగుమతులు మరియు పెట్టుబడులను ఆకర్షించే రాష్ట్రం ఎంతటి అప్పునైనా తట్టుకుని నిలబడగలదు. కానీ కేవలం ఉచితాలు, వినియోగంపైనే ఆధారపడే రాష్ట్రాలు కుప్పకూలిపోతాయిభవిష్యత్తులో భారతదేశంలో రాజకీయ విభజన అనేది సిద్ధాంతాల పరంగా ఉండకపోవచ్చు; అది కేవలం 'తమ ఆశయాలకు స్వయంగా నిధులు సమకూర్చుకోగల రాష్ట్రాలు' మరియు 'ఆర్థికంగా గది ఖాళీ అయిపోయి అల్లాడే రాష్ట్రాల' మధ్య మాత్రమే ఉండబోతోంది.



# బోడుప్పల్లో 378వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల

- నేటి యువతకు స్ఫూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య.

**బోడుప్పల్, మే 17 (ప్రజాతీర్పు)**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 378వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి భారత రాజ్యాంగ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి ఎలాంటి అవకాశాలు లేకున్నా ఎన్నో అవరోధాలను, ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొని, స్వశక్తితో వీధి దీపాల కింద చదివి తన మేధస్సును పెంచుకుని, ప్రపంచంలోనే అత్యుత్తమ విజ్ఞానవంతుడిగా పేరు సంపాదించి, విజ్ఞానంతో పేదరికం జయించవచ్చని ప్రపంచానికి చాటిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అంతేకాకుండా తన మేధస్సును భారత రాజ్యాంగం కోసం వినియోగించి అత్యుత్తమ భారత రాజ్యాంగాన్ని భారతీయులకు అందించిన గొప్ప వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని, అలాంటి మహనీయుని జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అత్యుత్తమ పౌరులుగా ఎదగాలని, సమాజ నిర్మాణంలో భాగం కావాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, అల్ల నర్సింగ్ రావు, రాపోలు శ్రీరాములు గరుగుల యాకయ్య, బండారి సాయి, చిల్ల అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పూడూర్లో శ్రీ కృష్ణ యాదవ సంఘం భవన ప్రారంభోత్సవం

**(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ జిల్లా) మే 17**

మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండలం పూడూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కృష్ణ యాదవ సంఘం భవనాన్ని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సంఘ భవనం సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు మరియు యువత అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. నూతన భవనం ప్రారంభంతో గ్రామ ప్రజలకు సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని, సంఘం సభ్యులు ఐక్యంగా పనిచేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీదేవి, కౌన్సిలర్లు, మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాబు, నాయకులు, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసాలో విద్యావారోత్సవాలు ఘనంగా ముగింపు

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 17**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఏడు రోజులుగా నిర్వహించిన విద్యా వారోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈకార్యక్రమానికి ప్రిన్సిపాల్ బుచ్చయ్య అధ్యక్షత వహించగా,వైస్ ప్రిన్సిపాల్ డా.రఘునాథ్, దోస్త్ కోఆర్డినేటర్ డా. భీమారావు పాల్గొన్నారు.డా. ఎం.శంకర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. కార్యక్రమంలో భాగంగా డా. రవి కుమార్ గత ఏడురోజుల కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించి అందరినీ ఆకట్టుకున్నారు.జిజ్ఞాస రాష్ట్ర స్థాయి పోటీలలోఎంపికైన విద్యార్థులను వారి మెంటర్లతో కలిసి ఘనంగా సన్మానించారు. ఇంగ్లీష్ విభాగానికి డా.ఎం.శంకర్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి డా. భీమారావు, తెలుగు విభాగానికి ఆరె రాజు, కంప్యూటర్ సైన్స్ విభాగానికి శ్రీమతి దివ్య మార్గదర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకులు డా. ఓంప్రకాశ్, డా. కల్పన,డా.నహేదా, సురేందర్,రాజయ్య, రామ్మోహన్పాల్గొని విద్యార్థులను అభినందించారు. చివరగా కళాశాల ప్రిన్సిపాల్ బుచ్చయ్య అధ్యాపకులను సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.కార్యక్రమం ఉత్సాహభరిత,వాతావరణంలోవిజయవంతంగా ముగిసింది.

# పెట్రోల్ కోసం డిష్యూం డిష్యూం.. మహారాష్ట్రలో కొట్టుకున్న వాహనదారులు

దేశంలో పెట్రోల్, డీజిల్కు ఎలాంటి కొరత లేదని సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి, అధికారులు రోజూ ప్రకటిస్తున్నా.. వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉంటున్నాయి. ప్రతి రోజూ దేశంలోని ఏదో ఒక రాష్ట్రంలో పెట్రోల్ కొరతకు సంబంధించిన వార్తలు వస్తూనే ఉన్నాయి. తాజాగా, మహారాష్ట్రలోని వాషిమ్ జిల్లాలో తీవ్రంగా పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది. అకోలా నాక ప్రాంతంలో వందలాది మంది వాహనదారులు శనివారం ఒక పెట్రోల్ బంక్ వద్ద గుమిగూడి తోపులాటకు దిగి ఒకరినొకరు కొట్టుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వాషిమ్లోని ఒక పెట్రోల్ బంక్లోకి పెట్రోల్ దిగుమతి చేయడానికి వచ్చిన ఒక ఆయిల్ ట్యాంకర్ను సుమారు 400 మంది వాహనదారులు అడ్డుకున్నారు.ముందు తమకు పెట్రోల్ పోయాలంటూ వారు డిమాండ్ చేశారు. అయితే బంక్లోని ఆటోమేటిక్ వ్యవస్థ ప్రకారం అన్లోడింగ్ సమయంలో పెట్రోల్ అమ్మకాలు సాగించడం సాధ్యం కాదు.

# రైస్ మిల్లర్లతో కుమ్మక్కైన కాంగ్రెస్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామడుగు రాజేష్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), మే 17:**



కాంగ్రెస్ ప్రభుత్వం రైస్ మిల్లర్లతో కుమ్మక్కై ధాన్యం కొనుగోలులో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామడుగు రాజేష్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని గుల్లకోట, చర్లపల్లి, రాజారాంపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రామడుగు రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో నాయకులు మాది రైతు సంక్షేమ ప్రభుత్వమని పదేపదే వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ, క్షేత్రస్థాయిలో మాత్రం రైతులను నట్టేట ముంచుతుందని పేర్కొన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ధర్మపురి నియోజకవర్గంలో ఒక క్వింటాలుకు రెండు కిలోల కటింగ్ చేస్తే ప్రస్తుత రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గతంలో ఉన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రైతుల కడుపు కొడుతున్నాడని కల్లాల చుట్టూ తిరుగుతూ నానా రాద్ధాంతం చేశాడని, మరి ప్రస్తుతం ఆయన హయాంలో ఒక క్వింటాలకు 7 కిలోలు కటింగ్ చేస్తున్న ఎందుకు మౌనంగా ఉంటున్నారో మంత్రి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సమాధానమివ్వలన్నారు. రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా పునః పరిశీలన చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎలాంటి కటింగ్ లు లేకుండా సకాలంలో ధాన్యం తూకం వేయించి, వెంటనే మిల్లర్లకు తరలించే విధంగా చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.




# మంచిర్యాల పట్టణం లో అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే

**(వి.వెంకటేష్,ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 17**

మంచిర్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయ డిఎంహెచ్వో ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డేను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. హెచ్ఐవి వ్యాధి వల్ల ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించడం మరియు సమాజంలో వివక్షను రూపమాపడం ఈ కార్యక్రమ ఉద్దేశ్యం. డాక్టర్ ఎస్. అనిత డిఎంహెచ్వో జిల్లాలో ' మొబిలైజేషన్ ఎయిడ్స్ సురక్ష స్ట్రాటజీ ను పకడ్బందీగా అమలు చేస్తున్నాము. టెస్ట్ అండ్ ట్రీట్ విధానం ద్వారా జిల్లాను సురక్షితంగా మార్చడానికి అన్ని నివారణ చర్యలు తీసుకుంటున్నాము. డాక్టర్ సుధాకర్ నాయక్ పివో ఎయిడ్స్ & లెప్రసీ త్వరితగతిన వ్యాధి నిర్ధారణ కోసం హెచ్ఐవి సెల్ఫ్ టెస్టింగ్ విధానాన్ని మరియు కమ్యూనిటీ బేస్డ్ స్క్రీనింగ్ను జిల్లాలో విస్తృతంగా ప్రోత్సహిస్తున్నాము. ముఖ్య కార్యక్రమాలు 2025-26 జిల్లాలో క్యాండిల్ లైట్ ర్యాలీ, ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపైన్, యూత్ ఫెస్ట్, మరియు సీడీపీఓ శిక్షణ నిర్వహించారు . అలాగే 186 పాఠశాలలు, 44 కళాశాలలు, 186 గ్రామాలలో అవగాహన సదస్సులు మరియు 38 హై-రిస్క్ గ్రామాలలో స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ నామ్దేవ్, అల్లాడి శ్రీనివాస్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శ్రీనివాస్,డిపిఎమ్ఓ రాఘవయ్య,డిపిఓ ప్రశాంతి, డి,ఐ,ఎస్,హెచ్,ఎ,మేనేజర్ నీలిమ,డిఎండిఓ సంతోష్, ఐసీటీసీ, కౌన్సిలర్లు శ్రీనివాస్, నర్మద, జగన్ మోహన్, ఆంజనేయులు, నరేందర్, స్నేహ,ఎన్జీవో సభ్యులు, లింక్ వర్కర్లు, ఎస్ఎస్కే సిబ్బంది మరియు స్థానిక కమ్యూనిటీ, ట్రాఫిక్ పోలీస్ అండ్ పోలీస్ డిపార్ట్మెంట్, ప్రెస్ అండ్ మీడియా స్టాఫ్ పాల్గొన్నారు

**జిల్లా నివేదిక & సేవలు:కేసులు:**

జిల్లాలో మొత్తం 2052 కేసులు ఉండగా, 952 మంది ఏఆర్టీ పెన్షన్ పొందుతున్నారు (జూ. 8). గత సంవత్సరంలో కొత్తగా 128 కేసులు నమోదయ్యాయి

**పరీక్షలు**

32,072 సాధారణ క్లయింట్లలో 126 మందికి, 15,044 గర్భిణీలలో ఇద్దరికి (2) పాజిటివ్గా నిర్ధారణ అయింది చికిత్స: జిల్లాలోని 1 దిశా కేంద్రం, 3 ఐసీటీసీ లు, 1 డిఎస్ఆర్సి, 1 ఎల్ఎసి ప్లస్ కేంద్రాలలో ఉచిత పరీక్షలు, కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయి. సందేహాల కోసం జాతీయ హెల్ప్లైన్ నంబర్ 1097 ను సంప్రదించవచ్చు.



# అత్యధిక హాజరు నమోదు చేసిన కన్నాల విద్యార్థి విక్రమ్కు సన్మానం

**మంథని, మే-17(ప్రజా తీర్పు)**

పెద్దపల్లి జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో అత్యధిక హాజరు శాతం నమోదు చేసిన మంథని మండలం కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి పిట్టల విక్రమ్ను జిల్లా కేంద్రంలో సన్మానించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, మంథని మండల విద్యాశాఖ అధికారి డి. లక్ష్మి పాల్గొని విక్రమ్కు శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ... "నిరంతర హాజరు విద్యార్థిలో క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా, భవిష్యత్తులో విజయానికి బాటలు వేస్తుంది" అని తెలిపాడు. విద్యార్థి విక్రమ్ చూపిన క్రమశిక్షణ, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శమని అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్నాల సర్పంచ్ జి. గట్టయ్య, ప్రధానోపాధ్యాయుడు ఎన్. హరిప్రసాద్తో పాటు ఉపాధ్యాయులు కె. శ్రీనివాస్, ఎ.పి. రాజు, జి. రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, బి. సంపత్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో విద్యా విజయోత్సవంలో ప్రశంసా పత్రం అందుకున్న హరికృష్ణారెడ్డి

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) మే 17**




ప్రజపాలన ప్రగతిపాలన విజయోత్సవంలో భాగంగా నేడు జిల్లా కలెక్టరెట్ లో ఎఫ్ఆర్ఎస్ హాజరు 90%పైగా ఉన్న సందర్భంగా ఉపాధ్యాయలకు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న హరికృష్ణా రెడ్డి ఇల్లంతకుంట మండలం జిల్లాపరిషత్ పాటశాల ల నుండి 90 శాతం హాజరు హరికృష్ణారెడ్డి ని జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారి మరియూ తోటి ఉపాధ్యాయలు మరియు పలువురు అభినందించారు.

# కష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 17**



విద్యార్థులు కష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక- 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా వారోత్సవాలు - విద్య విజయోత్సవ దినోత్సవం కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు పైతరగతులలో మరింత నిబద్ధత, క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలని, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని, కష్టపడి చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చు అని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడా విభాగాలలో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులు ఈ విజయమే అంతిమం అనుకోకూడదు అని, భవిష్యత్తులో మరింత కృషి చేస్తూ ఎంచుకున్న రంగాలలో విజయం సాధించాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరంలో 91.4 శాతం, 2024-25 లో 96.54 శాతం, 2025-26 లో 97.20 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందుంటున్నారని, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడ్పాటుతో సాధ్యమైందని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 1 లక్ష 27 వేలు ఉండగా 2025- 26 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 5000 పెరిగి 1 లక్ష 32 వేలుగా నమోదు అయిందని, తద్వారా 3.75 శాతం విద్యార్థుల సంఖ్య పెరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా పని చేస్తున్నాయనడానికి విద్యార్థుల సంఖ్య, ఉత్తమ ఫలితాలు నిదర్శనమని తెలిపారు. అనంతరం జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన 10వ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడా విభాగాల విద్యార్థులను సన్మానించి ప్రభుత్వం ప్రకటించిన ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రము, జ్ఞాపికలను అందజేశారు. అమ్మకు అక్షరమాల(ఉల్లాస్) కార్యక్రమంలో విశేషంగా సేవలు అందించిన వాలంటీర్లకు, రాష్ట్రస్థాయిలో కళా వైభవం, హస్త కళలలో జిల్లా నుండి పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంస పత్రాలు, జ్ఞాపిక లు అందజేశారు. ప్రభుత్వ. స్థానిక సంస్థల పాఠశాలల్లో 10వ తరగతిలో లసెట్టి శ్వేత (582), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్, జాడి ఆంజనేయ ప్రసాద్ (577), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలమడుగు, కట్ల సాకేత (577), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ సాధించారని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలల విభాగంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో మెండు అమూల్య (992) ఎం.పి.సి., తెలంగాణ మోడల్ స్కూల్ మంచిర్యాల, కొమ్మల స్వతంత్ర (992) ఎం.పి.సి.,, తెలంగాణ మోడల్ స్కూల్ కాసిపేట, నక్క ఊర్వశి (991) బై.పి.సి., కేజీబీవీ మంచిర్యాల, అలిపి రెడ్డి వైశాలి (966), తెలంగాణ మోడల్ స్కూల్- మంచిర్యాల, పాల్త్య స్రవంతి (986), కేజీబీవీ- తాండూర్, ఎం పి హెచ్ డబ్ల్యు విభాగం సాధించారని తెలిపారు. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగంలో గుడిమల్ల శ్రీ వర్షిని, 9వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆస్నాద్ -అండర్ 17-వాలీబాల్ లో జాతీయస్థాయి, గాలి పెల్లి అను, 9వ తరగతి,, తెలంగాణ మోడల్ స్కూల్ మందమర్రి, అండర్ 17 ఫుట్ బాల్ జాతీయస్థాయి, కారు విష్ణు 8వ తరగతి, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల బెల్లంపల్లి ,అండర్ 14 సాఫ్ట్ బాల్, జాతీయస్థాయిలో ఫలితాలు సాధించారని తెలిపారు. హస్త కళలు, సాంస్కృతిక దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన పోటీలో మంచిర్యాల జిల్లా నుండి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలు పొందిన బండ శాంకరి, స్కూల్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యంపల్లి, కాసిపేట మండలం, సుంకరి లక్ష్మి, స్కూల్ అసిస్టెంట్, ఎంపి,యు.పి.యస్. రడగంబాల బస్తి, బెల్లంపల్లి మండలం, బొలిశెట్టి బుచ్చన్న, ఎస్ జి టి, ఎంపీపీఎస్ గుడి రేవు, దండేపల్లి మండలం, ఏ.వెంకటరాజమ్మ, ఎస్జీటీ ఎంపీపీఎస్, విద్యానగర్, మందమర్రి మండలం లను జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్తలు ముత్యబోయిన భరత్ కుమార్, జంబోజు సత్తయ్య, కె.విజయలక్ష్మి, కుమ్మరి కృష్ణమూర్తి, అడిచెర్ల రాజ్ కుమార్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# టేకులపల్లి హైస్కూల్‌లో ఘనంగా 2006 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు టేకులపల్లి) మే17**

టేకులపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వఉన్నత పాఠశాల(హైస్కూల్)ప్రాంగణంలో ఆదివారం నాడు మధురస్మృతులకలయికఘనంగాజరిగింది. పాఠశాలకు చెందిన 2006 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మే ళనం(గెట్టుగెదర్) ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. అప్పట్లో ఒకే క్లాస్‌రూమ్‌లో చదువుకుని, ప్రస్తుతం వివిధ రంగాలలో స్థిరపడిన పాత స్నేహితులందరూ అప్యాయంగా పలకరించుకోవడంతో స్కూల్ ప్రాంగణంలో పండుగ శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి నాడు విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ది,విద్యాబుద్ధులు నేర్పిన పూజ్యులైన గురువులుశ్రీనివాస్,లాలు, స్వామి,నీరజ, నాగేశ్వరరావు,మాధవరావు,మరియు పూర్ణచందర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.పూర్వ విద్యార్థులందరూ కలిసి తమ ప్రియమైన గురువులకు పాదాభివందనం చేసి,శాలువాలతో ఘనంగా సత్కరించి,జ్ఞాపికలను బహుకరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులుమాట్లాడుతూ తాము పాఠాలు చెప్పిన 2006 బ్యాచ్ విద్యార్థులు నేడు సమాజంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడి,ఎంతో బాధ్యతాయుతంగా మెలగడం మరియు తమను గుర్తుపెట్టుకుని ఈ విధంగా



సన్మానించడం ఎంతో గర్వంగాను,సంతోషంగాను ఉంది అనిభావోద్వేగానికిలోనయ్యారు. సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు ఒకరినొకరుపలకరించుకున్నారు. పరిచయాల వేదికపై ప్రతి ఒక్కరూ తమ ప్రస్తుత ఉద్యోగ,వ్యాపార మరియు కుటుంబవివరాలనుపంచుకున్నారు.చిన్ననాటి అల్లరి పనులు,క్లాస్‌రూమ్ ముచ్చట్లు,కలిసి ఆడిన ఆటలను గుర్తుచేసుకుంటూ ఇరవై ఏళ్ల నాటి పాత రోజుల్లోకి వెళ్ళిపోయారు.మధ్యాహ్నం అందరూ కలిసి గురువులతో సహపంక్తివిందుఆరగించారు.కార్యక్రమంముగింపులోగ్రూ ప్ఫోటోలు,సెల్ఫీలు దిగుతూ మళ్లీకలుస్తామనేన మ్మకంతో ఒకరికొకరువీడ్కోలు చెప్పుకున్నారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతంచేసిననిర్వాహకులకు,హాజరైన గురువులకు మరియు మిత్రులందరికీ 2006 బ్యాచ్ పూర్వ విద్యార్థుల బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



## ధాన్యం కొనుగోలు, లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**(దుర్గం నగేష్ ,పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 17 (ప్రజా తీర్పు):**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, లిఫ్టింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి కాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, గంగారం ఐకేపీ కేంద్రం, అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న వరి, మక్కల కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మంగపేట గ్రామంలోని అన్నదాత రైస్ మిల్లును సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ప్రతిరోజూ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. రైస్ మిల్లుల్లో అన్‌లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, లారీల షెడ్యూల్ పెండింగ్‌లో లేకుండా క్రమం తప్పకుండా క్లియర్ చేయాలని మిల్లర్లను ఆదేశించారు. రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, పౌర సరఫరాల శాఖ సిబ్బంది రవీందర్, రాజిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోల్ , డీజిల్, గ్యాస్ ధరల పెంపు పై కేంద్ర ప్రభుత్వం పై సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆగ్రహం

- కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన.
- పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్.

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) మే 17**

కేంద్రంలోని బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వం పెట్రోల్ , డీజిల్, గ్యాస్ ధరలను పెంచినందుకు ఈరోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం ఆవరణలో మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోల్ , డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పని చేస్తూ మూలిగే నక్క పైన తాటి పండు పడ్డా చందంగా పేద , మధ్యతరగతి ప్రజల పై పన్నుల భారం మోపుతుందని కేంద్ర ప్రభుత్వం పై ఆగ్రహం వెలుబుచ్చారు . పెట్రోల్ , డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతాయని పేర్కొనరు. పశ్చిమ ఆసియా లో యుద్ధం కారణంగా నే ధరలు పెంచాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వం చెప్పడం బాధాకరం అన్నారు . యుద్ధ నివారణకు చర్యలు తీసుకోవడం మానేసి , ధరలు పెంచడం పట్టి చూస్తే మధ్య తరగతి ప్రజల నడ్డి విరచడమే అని కేంద్ర పై విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆవేదన వెలుబుచ్చారు . పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య , ఉపాధ్యక్షులు భీమ్ సేన్ , కార్యదర్శి సతీష్ , నాయకులు భిక్షపతి , అశోక్ , రాజేశం , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

## చర్చించకుండానే అమలు చేస్తారా.. త్రిభాషా విధానంపై విపక్షాల మండిపాటు

తొమ్మిది, పది తరగతులకు త్రిభాషా విధానాన్ని తప్పనిసరి చేస్తూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్‌సీ) తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా పలు విమర్శలకు తావిస్తున్నది. తమిళనాడులో డీఎంకే నేత ఇలంగోవన్ మాట్లాడుతూ తమ రాష్ట్రం ప్రస్తుతం అమల్లో ఉన్న ద్విభాషా విధానాన్నే కొనసాగిస్తుందన్నారు. మరోవైపు విదేశీ భాషల ఎంపికలో ఆంక్షలు విధించడంతో పుదుచ్చేరిలోని పలు సీబీఎస్‌సీ పాఠశాలలు విద్యా ప్రణాళిక నుంచి ఫ్రెంచ్ భాషను తొలగించినట్లు సమాచారం. విద్యావ్యవస్థలో ఇలాంటి విధానం అర్థం చేసుకోవడం చాలా కష్టమని కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ వ్యాఖ్యానించారు. మరో కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్‌పుత్ మాట్లాడుతూ సరైన సంప్రదింపులు లేకుండానే కీలక విధాన నిర్ణయాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఏ కొత్త నిర్ణయాలైనా చర్చల ద్వారానే అమలు చేస్తారని, అయితే బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాస్వామ్యంలో చర్చలకు ముగింపు పలికారన్నారు.



## జంజీరాల రాజం ప్రథమ వర్ధంతి సంతాప సభ ఏర్పాటు చేసిన... గజెల్లి వెంకటయ్య

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) మే 17**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51 వ డివిజన్ లక్ష్మి నగర్ కాలనీ లో బెల్లంపల్లి మండలం లోని చెంద్రవెల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా బెల్లంపల్లి మున్సిపాలిటీ 13 వ వార్డు బాబుకాంప్ బస్తీ కౌన్సిలర్ గా బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ , పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా తెలంగాణ తొలి దశ , మలి దశ ఉద్యమ కారుడు , బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు ప్రజల కోసం నిస్వార్థంగా సేవలు అందించిన కీర్తి శేషులు జంజీరాల రాజం గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రం లోని లక్ష్మీ నగర్ కాలనీ లో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో సతాప సభ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ సేవ నిరతుడైన జంజీరాల రాజాం గారి మరణం బెల్లంపల్లి పట్టణానికి తీవ్ర నష్టం అని అతని లేని లోటు ఎవరు పుర్చలేరని , అతను బెల్లంపల్లి పట్టణానికి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. జంజీరాల రాజాం గారి ప్రధాన వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంజీరాల రాజాం అమర్ హై అని ,జోహార్ జంజీరాల రాజం అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు జి లక్ష్మణ్ , సిఎచ్ శ్రీనివాస్ , టీ మల్లేష్ , సాంబ మూర్తి , పి తిరుపతి , గోపన్న , అన్వర్ , డి కిషన్ సింగ్ , ఏ రాజేశం , జంజీరాల నారాయణ , శ్రీరాములు రవి తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ ఫలితాలపై వివాదం.. నీట్ లీకేజీ వేళ మరో కలకలం

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ లక్షలాది విద్యార్థులపై ప్రభావం చూపింది. ఆ వివాదం పూర్తిగా సమసిపోకముందే ఇప్పుడు మరో కొత్త వివాదం మొదలైంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) గత నెల విడుదల చేసిన 12వ తరగతి ఫలితాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఈ ఏడాది అమలు చేసిన 'ఆన్ స్క్రీన్ మార్కింగ్'(ఓఎస్ఎమ్) విధానం సమర్థతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ ఏడాది సీబీఎస్ఈలో 85.2 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఇది గత ఏడాది కంటే 3.19 శాతం తక్కువ. సీబీఎస్ఈ ఈ ఏడాది పాత పద్ధతిలో కాకుండా ఓఎస్ఎమ్ విధానంలో డిజిటల్ మూల్యాంకనం చేపట్టింది. ఇందులో భాగంగా సమాధాన పత్రాలను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. టీచర్లు వాటిని కంప్యూటర్ స్క్రీన్‌పై చెక్ చేసి మార్కులు డిజిటల్‌గా నమోదు చేశారు. మొత్తం మార్కులు కంప్యూటరే లెక్కపెట్టి చూపిస్తుంది. ఇలా మొత్తం 98,66,622 సమాధాన పత్రాలు మూల్యాంకనం చేశారు. ఫలితాల విడుదల అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేకమంది విద్యార్థులకు ఆశించిన దాని కంటే తక్కువ మార్కులు రావడం, కొన్ని సమాధానాలు మిస్ కావడం, ముఖ్యంగా ఫిజిక్స్, మ్యాథ్స్ వంటి సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడం వంటి సమస్యలకు కొత్త మూల్యాంకన విధానమే కారణమని మండిపడుతున్నారు.



## అంబేద్కర్ ఆశయాల సాధనా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - బక్కని నర్సింగ్‌రావు

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) మే, 17:**

ఘట్‌కేసర్, మే 17 : ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 266వ వారపు నిత్య పూలమాల కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి కార్యదర్శి బక్కొని నర్సింగ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నర్సింగ్ రావు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ దేశంలోని పేద, పీడిత, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానీయుడని కొనియాడారు. అంటరానితనం తీవ్రంగా ఉన్న రోజుల్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత చదువులు పూర్తి చేసి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారని తెలిపారు. లండన్ వంటి విదేశాల్లో న్యాయ విద్యను అభ్యసించి తిరిగి దేశానికి వచ్చి సమాన హక్కుల భారత నిర్మాణానికి కృషి చేశారని అన్నారు. డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా భారత రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని సూచించారు. అంబేద్కర్ ఆశించిన కులరహిత సమాజ నిర్మాణం సాధించాలనే లక్ష్యంతో అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. మీసాల మల్లేష్, కడుపోల్ల మల్లేష్ (కౌన్సిలర్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ), ఉట్కూరి అశోక్ గౌడ్, కట్కూరి నర్సింగ్‌రావు, ఈరిటం శ్రీనివాస్, గురజకుంట్ల నర్సింహ, ఎం నర్సింగం, వడ్‌కుమార్, సంతోష్, బి కిరణ్, జి రమేష్, బి కుమార్, ఎం పెంటయ్య, కె రమేష్, కడప రవి, లాజర్, నవీన్ కుమార్, మన్నే నర్సింగ్ రావు, కృష్ణంరాజు, నవీన్ చంద్ర, యెల్లేష్, సి ఉపేందర్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సొమ్మును ప్రైవేట్ సంస్థలకు అప్పగించొద్దు

- భవన కార్మికులకు పెన్షన్, సంక్షేమ హక్కుల కోసం మే 25న 'ఛలో హైదరాబాద్'
- టీయూసీఐ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం పిలుపు

**గోదావరిఖని ,(ప్రజా తీర్పు), మే 17:**

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం దారుణమని తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు ఆడెపు శంకర్ విమర్శించారు. భవన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించడం, ప్రైవేట్ ఏజెన్సీల విధానాన్ని రద్దు చేయడం, సహజ మరణ పరిహారాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచడం వంటి డిమాండ్లతో మే 25న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం ఎన్టీపీసీ, గోదావరిఖని, పెద్దంపేట ప్రాంతాల్లోని కార్మిక అడ్డాల వద్ద టీయూసీఐ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 'ఛలో హైదరాబాద్' గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆడెపు శంకర్ మాట్లాడుతూ, అరవై ఏళ్లు దాటిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు తొమ్మిది వేల రూపాయల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అమలును ప్రైవేట్ సంస్థలకు అప్పగించే




విధానాన్ని నిలిపివేయాలని కోరారు. ప్రైవేట్ సంస్థల ద్వారా నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షల పథకాన్ని రద్దు చేసి, ఉద్యోగుల రాష్ట్ర బీమా సంస్థ ద్వారా వైద్య సేవలు అమలు చేయాలని సూచించారు. సహజ మరణ పరిహారాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచాలని, వివాహ కానుకలు, ప్రసూతి సహాయ నిధిని ప్రస్తుతం ఉన్న 30 వేల రూపాయల నుంచి లక్ష రూపాయలకు పెంచాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని, నాలుగు కార్మిక చట్ట సవరణలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక అడ్డాల వద్ద ఆశ్రయ కేంద్రాలు, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ మే 25న హైదరాబాద్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం వివిస్టీ నుంచి ప్రదర్శన ప్రారంభించి కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్మికులు కష్టపడి చెల్లిస్తున్న బీమా నిధులను ప్రైవేట్ సంస్థలకు మళ్లించడం ద్వారా కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపించారు. ప్రయోజనం లేని ఆరోగ్య పరీక్షల పేరిట కార్మికుల నుంచి భారీగా నిధులు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. కార్మిక సంక్షేమ బోర్డును ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, కలవల రాజమల్లు, ఉడుత శ్రీనివాస్, కే బాబు, కే రాజేష్, ఎం సతీష్, కే నారాయణాద్రి, జి లక్ష్మణ్, భీమన్న, పెండ్యాల ఓదెలు, కే లింగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘట్‌కేసర్‌లో వైభవంగా రెండవ వార్షికోత్సవ బొడ్రాయి పండుగలో పాల్గొన్న చామకూర భద్రారెడ్డి

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) మే, 17:**

మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్‌కేసర్‌లో నిర్వహించిన రెండవ వార్షికోత్సవ బొడ్రాయి పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ నాయకుడు చామకూర భద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొడ్రాయి పండుగ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎర్రోళ్ల సత్తన్న బొడ్రాయి కమిటీ అధ్యక్షుడిగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ వేడుకల్లో రాజబోయిన యాదగిరి, బండారి ఆంజనేయులు మాజీ కౌన్సిలర్, వెంకటరెడ్డి మాజీ కౌన్సిలర్, మేకల నర్సింగ్ రావు మాజీ ఎంపీటీసీ, రోడ్డ యాదగిరి, పోతకాని రాజు, డొక్కని బిక్షపతి, ఎజ్జల రఘు, కందుకట్ల బాబు, శీను రెడ్డి, గ్యార బాలయ్య, ఎర్రోళ్ల మైసయ్య, మేకల శ్రీను, మేకల బిక్షపతి, ఎజ్జల ఆనంద్, జగదీష్, రమేష్ తదితరులు పాల్గొని పండుగ విజయవంతానికి సహకరించారు.





## సింగరేణి ఆర్జీ-3 ఓసిపి-2లో ఘోర నిర్లక్ష్యం
## కోట్లాది ప్రజా ధనం వృథా అవుతోందని ఆరోపణ

**రామగిరి, మే 17 (ప్రజాతీర్పు)**

రామగిరి మండలం సెంటినరీకాలనీలో బిజెపి నాయకులు అలాగే ఎంపిటిసిల ఫోరం మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. సింగరేణిలో జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఆర్జీ-3 ప్రాంతంలోని ఓసిపి-2 ప్రాజెక్ట్‌లో అత్యాధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన క్రషర్లను ఓబి మట్టితో కప్పివేయాలని చూస్తుండటం అర్థం కాని, అంగీకరించలేని చర్య అని విమర్శించారు. దేశంలోనే అత్యుత్తమ సాంకేతికతతో ఏర్పాటు చేసిన ఈ క్రషర్లను సక్రమంగా వినియోగించకుండా నిర్వాహకులు నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల సంస్థకు కోట్ల రూపాయల నష్టం కలుగుతోందన్నారు. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాకుండా ప్రజా సంపదను నాశనం చేసే చర్యగా పరిగణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సింగరేణి సంస్థ నిబంధనల ప్రకారం సంస్థ ఆస్తులను రక్షించడం ప్రతి అధికారికి బాధ్యత అని, అయితే ప్రస్తుతం కొంతమంది అధికారులు తమ బాధ్యతలను విస్మరించి విలువైన యంత్రాంగాన్ని స్క్రాప్ దశకు తీసుకెళ్లేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇది సింగరేణి చట్టపరమైన విధానాలకు పూర్తిగా వ్యతిరేకమని పేర్కొన్నారు. ఈ పరిణామాలపై కార్మికుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని, సంస్థ భవిష్యత్తుతో పాటు వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు డిమాండ్లు చేశారు. ఓసిపి-2 ప్రాంతంలోని క్రషర్లను ఓబి మట్టితో కప్పివేయాలని చూస్తున్న చర్యలపై వెంటనే స్వతంత్ర విచారణ జరపాలని కోరారు. బాధ్యులైన అధికారులపై సింగరేణి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంతో సంస్థకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధ్యుల నుంచే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే యంత్రాంగాన్ని పునరుద్ధరించి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ పరిస్థితి కొనసాగితే చట్టపరమైన చర్యలతో పాటు కార్మిక సంఘాలతో కలిసి భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజా ధనం కాపాడాలని, సింగరేణిని రక్షించాలని పిలుపునిచ్చారు.



## నూతన అధ్యక్షులను సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

**ఖానాపూర్,మే 17(ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఖానాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిల శంకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గొర్రె గంగాధర్, అలాగే 7వ వార్డు కౌన్సిలర్ నిమ్మల రమేష్‌లను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నూతన అధ్యక్షులు సమష్టిగా కృషి చేసి కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. సన్మాన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు అభిమానులు పాల్గొని నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

## దొంగతనాలు జరుగుతున్నవేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్ఐ సిరిసిల్ల అశోక్

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) మే17**



ఇల్లంతకుంట మండల మరియు గ్రామాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎండాకాలం నందు ప్రజలు ఆరు బయట డాబాలపైన నిద్రిస్తున్నారు కాబట్టి బంగారు ఆభరణాలు మరియు విలువైన వస్తువులు సెల్ఫోన్లు బయట పెట్టుకొని నిద్రించడం జరుగుతుంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండండి దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుంది ఇటీవల మన చుట్టుపక్కల ప్రాంతంలో ఆరు బయట నిద్రించిన మహిళల మెడలో నుంచి బంగారు ఆభరణాలు దొంగలించిన కేసులు నమోదైనవి కాబట్టి ప్రజలు ఆరు బయట నిద్రించకూడదు, అలాగే ఇంటి డోర్లు తెరచి పడుకోవడం జరుగుతుంది, అలాగే విలువైన ఆభరణాలు సెల్ ఫోన్లు వస్తువులు బయట పెట్టుకోకూడదు, దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటున్నాము అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మీకు రక్షణగా ఉంటుందని తెలియజేస్తున్నాం. ఇల్లంతకుంట ఎస్సై అశోక్ తెలియజేసారు.

## ప్రభుత్వ ఉద్యోగుల గృహ నిర్మాణానికి సమగ్ర హౌసింగ్ పాలసీ అమలు చేయాలి

**(మొక్క ఉపేందర్ ప్రజాతిర్పు ప్రతినిధి హైదరాబాద్) మే, 17:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం సమగ్ర గృహ నిర్మాణ విధానాన్ని (ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ పాలసీ) వెంటనే అమలు చేయాలని రెవెన్యూ ఆఫీసర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సొసైటీ అధ్యక్షుడు వి. లచ్చిరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల ఉద్యోగుల జేఏసీ సమావేశంలో ముఖ్యమంత్రికి సమగ్ర హౌసింగ్ పాలసీపై ప్రాజెక్ట్ నివేదిక అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు భవిష్యత్ నగరంలో తక్కువ ధరలకు, సక్రమ ప్రణాళికతో గృహాలను అందించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, భవిష్యత్ నగర పరిధిలో సుమారు వెయ్యి ఎకరాల భూమిని కేటాయించేందుకు ఆసక్తి చూపినట్లు వినతిపత్రంలో వెల్లడించారు. ఈ భూమిని టీజీఐఐసీకి కేటాయించిన విధానంలోనే రాయితీ ధరలకు అందించాలని కోరారు. అంతేకాకుండా, గృహ నిర్మాణానికి సంబంధించిన భూకేటాయింపులు, పరిపాలనా అనుమతుల కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి





### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 17**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట, నమ్నూర్, దొనబండ, లక్షెట్టిపేట మండలం గుల్లకోట లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని, లక్షెట్టిపేట మండలం మిట్టపల్లి, లక్ష్మీపూర్ లలో గల రైస్ మిల్లులను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియ పరిశీలించారు. రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియ అనుసంధానంగా జరగాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వేసవి అయినందున వడదెబ్బకు గురికాకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రజలతో మాట్లాడి ఆసుపత్రిలో కల్పించిన సౌకర్యాలు, అందిస్తున్న వైద్యసేవల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

- కుమారుడి రక్షణ కోసం హోదా దుర్వినియోగం
- డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ ధ్వజం

**ఎన్టిపిసి, మే 17 (ప్రజాతీర్పు)**



కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని చట్టం నుంచి కాపాడటం కోసం అధికార హోదాను అడ్డం పెట్టుకోవడం గర్హనీయమని సమత సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా విమర్శించారు. మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కేసులో నిందితుడైన బండి భగీరథ్‌ను 9 రోజుల పాటు రహస్యంగా దాచిపెట్టడం నేరపూరితమని ఆయన మండిపడ్డారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. బండి సంజయ్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రపతి ఆయనను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

**చట్టం ముందు అందరూ సమానులే..**

రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తులు చట్టానికి లోబడి పనిచేయాలి కానీ, చట్టాన్ని చుట్టంలా మార్చుకోకూడదని నగేష్ హితవు పలికారు. "పోలీసులు నిందితుడి కోసం వెతుకుతుంటే, బాధ్యతాయుతమైన మంత్రిగా సమాచారం ఇవ్వకపోవడం చట్టాన్ని మోసం చేయడమే. సామాన్యులకు ఒక న్యాయం, అధికార పార్టీ నేతలకు ఒక న్యాయమా?" అని ఆయన నిలదీశారు.

**విచారణపై ప్రభావం పడే అవకాశం:**

పోక్సో వంటి తీవ్రమైన కేసులో నిందితుడిని వెనకేసుకొచ్చిన వ్యక్తి పదవిలో ఉంటే విచారణ పారదర్శకంగా సాగదని ఆందోళన వ్యక్తం చేశారు. అధికార బలంతో సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, బాధితురాలికి న్యాయం జరగాలంటే సంజయ్ పదవి నుంచి తప్పుకోవాలని స్పష్టం చేశారు. మహిళలపై దాడులకు అండగా నిలవాల్సిన వారే నిందితులకు రక్షణ కల్పించడం దురదృష్టకరమని నగేష్ విమర్శించారు. "బండి సంజయ్ తీరు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. నిందితుడిని రక్షించడం ద్వారా ఆయన కూడా ఆ నేరంలో భాగస్వామి అయ్యారు. చట్టంపై గౌరవం ఉంటే తక్షణమే రాజీనామా చేయాలి."

– డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్

## వీఐ లాభం 51,970 కోట్లు

టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా ఎట్టకేలకు లాభాల్లోకి వచ్చింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను సంస్థ రూ.51,970 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. లాభాలను ప్రకటించడం గత ఆరేండ్లలో ఇదే తొలిసారి. అంతక్రితం ఏడాది సంస్థ రూ.7,167 కోట్ల నష్టాన్ని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ కన్సాలిడేటెడ్ ఆదాయం 3 శాతం ఎగబాకి రూ.11,332 కోట్లకు చేరుకున్నాయి.



## "గ్రామాలకు తరలండి - ఉద్యమాన్ని బలోపేతం చేయండి"

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గంగారం మాదిగ పిలుపు

**కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ మే17**

జగిత్యాల మాదిగ సంఘ భవనంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అన్ని అనుబంధ విభాగాల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు గంగారం మాదిగ పాల్గొని, రాబోయే కార్యక్రమాలపై కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. ?"గో టు విలేజ్" (గ్రామాలకు తరలండి): "పద్మశ్రీ" మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామ స్థాయి నుంచి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించారు. నాయకులందరూ గ్రామాల్లో పర్యటించి ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ?మన సమాజంలో ఇంకా నిరక్షరాస్యత, ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, పేదరికం కారణంగా ఏ ఒక్క బిడ్డ చదువు మధ్యలో ఆగకూడదని గంగారం మాదిగ ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, విద్యార్థులను కలిసి విద్య ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలు విద్య, ఉద్యోగ రంగాల్లో మన సామాజిక వర్గానికి సంపూర్ణంగా అందేలా చూడటమే మన ప్రాథమిక కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ దిమ్మెలు లేని చోట నూతనంగా నిర్మించాలని, జెండా ఆవిష్కరణలు జరపాలని నిర్ణయించారు. రాబోయే జూలై 7న 32వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా పండుగలా, అత్యంత ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ?"మన హక్కుల సాధన కోసం గ్రామ స్థాయి నుండే పోరాట పటిమను ప్రదర్శించాలి. వర్గీకరణ విజయాన్ని ప్రతి ఇంటికి చేరవేద్దాం." – గంగారం మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు. ?ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎం.జె.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, మాజీ కౌన్సిలర్ బాలె శంకర్, బొల్లె అనిల్, జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపు దివాకర్, జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, మాట్ల బుచ్చయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి మీసాల సాయిలు, మండల అధ్యక్షులు బండారి నరేష్, ధోనిపాల శంకర్, చెవులమద్ది రమేష్, మారంపల్లి శంకర్, నారపాక ప్రభాకర్, నరపాక దుబ్బయ్య, రాపెల్లి నవీన్, మోతె సుధాకర్, బాపూరపు గంగారం, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి నక్క సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పోరాడితేనే రాజ్యాధికారం

### మున్నూరు కాపుల ఐక్యత సమావేశంలో నేతల పిలుపు

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 17**



రాజ్యాధికారంలో సముచిత భాగస్వామ్యం కోసం మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలని మున్నూరు కాపు నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన మున్నూరు కాపుల ఐక్యత సమావేశంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక సాధికారతపై విస్తృతంగా చర్చించారు. చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన మున్నూరు కాపులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, నామినేటెడ్ పదవుల్లో సముచిత వాటా ఇవ్వాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయంగా బలపడాలంటే అన్ని వర్గాలను కలుపుకొని సంఘటిత పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజ్యాధికారంలో భాగస్వామ్యం సాధించాలంటే ముందుగా ఆర్థికంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, విద్యా మరియు ఉద్యోగ రంగాల్లో యువత మరింత ముందుకు రావాలని సూచించారు. రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభాను తక్కువగా చూపుతున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మున్నూరు కాపులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కూడా సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం ఇంచార్జ్ ఈసంపల్లి వెంకన్న పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువక రాజయ్య, యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్, అమిరిశెట్టి రామాస్వామి, జడల సురేందర్ పటేల్, మల్కా రాజేశం, శ్రీధర్ పటేల్, ఆకుల కిరణ్ పటేల్, వెంకన్న పటేల్, కొత్త శ్రీనివాస్ తదితరులతో పాటు ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ఫలితాలకు విస్తృత ప్రచారం చేయాలి





- టాపర్ విద్యార్థులకు వారం రోజుల్లో సన్మానం
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు
- ప్రతి హైస్కూల్ పరిధిలో టాపర్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచన

**(దుర్గం నగేష్,పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 17 (ప్రజా తీర్పు):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సాధిస్తున్న అద్భుత ఫలితాలు ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు సూచించారు. ఆదివారం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన 98 మందికి పైగా విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం గర్వకారణమన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను అభినందించారు.

గత రెండేళ్లుగా విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సందర్శించిన తెనుగువాడ పాఠశాల శిథిలావస్థలో ఉండేదని, అనంతరం దానిని పూర్తిగా పునరుద్ధరించి విద్యార్థులకు అనుకూలంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఫలితంగా ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. పెద్దపల్లి పట్టణంలో పదో తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 98 మంది విద్యార్థులతో పాటు గ్రామీణ మండలాల్లో మరో 138 మందికి పైగా విద్యార్థులు ప్రతిభ కనబర్చారని తెలిపారు. వీరందరికీ వారం రోజుల్లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి హైస్కూల్ పరిధిలో టాపర్ విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల విజయాలను సమాజానికి తెలియజేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ముఖ్యంగా ఇంటర్ దశలో చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గత ఏడాదితో పోల్చితే ఈసారి పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషి వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ కలిసి పదో తరగతి, ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానించి, వారికి రూ.10 వేల చొప్పున చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేసులోనే ఢిల్లీ.. రాజస్థాన్‌పై ఉత్కంఠ విజయం

ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే ఖచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ అదరగొట్టింది. మిచెల్ స్టార్క్ (4/40) అద్భుత బౌలింగ్‌కు తోడు కేఎల్ రాహుల్ (42 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 56), అభిషేక్ పోరెల్ (31 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 51) సత్తా చాటడంతో సొంతగడ్డపై ఆదివారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై విజయం సాధించింది. రాజస్థాన్ ఇచ్చిన 194 పరుగుల లక్ష్యాన్ని 19.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్లు రాహుల్, పోరెల్ తొలి వికెట్‌కు 61 బంతుల్లోనే 105 పరుగులు జోడించి బలమైన పునాది వేశారు. కానీ, సాహిల్ పరాఖ్ (9), ట్రిస్టన్ స్టబ్స్ (4), డేవిడ్ మిల్లర్ (9)ను వెంటవెంటనే ఔట్ చేసిన రాయల్స్ బౌలర్లు ఉత్కంఠ రేపినా.. చివర్లో కెప్టెన్ అక్షర్ పటేల్ (18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 34 నాటౌట్),



ఇంపాక్ట్ ప్లేయర్ అశుతోష్ శర్మ (5 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లతో 18 నాటౌట్) జట్టును గెలిపించారు. తొలుత రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 193 పరుగులు చేసింది. జైస్వాల్ (12) నిరాశ పరిచినా.. ధ్రువ్ జురెల్ (40 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 53), కెప్టెన్ రియాన్ పరాగ్ (26 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 51), వైభవ్ సూర్యవంశీ (21 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 46) భారీ షాట్లతో విరుచుకుపడ్డారు. దాంతో రాయల్స్ ఓ దశలో 14 ఓవర్లకు 160/2తో నిలిచి 230పైచిలుకు స్కోరు చేసేలా కనిపించింది. కానీ, 15వ ఓవర్లో పరాగ్‌తో పాటు డొనోవన్ ఫెరీరా (0), రవి సింగ్ (4)ను ఔట్ చేసిన స్టార్క్ రాజస్థాన్ నడ్డి విరిచాడు. శుభమ్ దూబే (5)ను మాధవ్ తివారీ పెవిలియన్ చేర్చడంతో తీవ్ర ఒత్తిడిలో పడింది. దసున్ షనక (10) నిరాశపరిచాడు. మొత్తంగా 33 పరుగుల వ్యవధిలోనే 6 వికెట్లు కోల్పోయి లయ తప్పింది. స్టార్క్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. 43 ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ కొట్టిన సిక్సర్లు. ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా అభిషేక్ శర్మ (2025లో42 ) రికార్డు బ్రేక్ చేశాడు.



# బెంగళూరుదే తొలి బెర్తు.. కింగ్స్ ఆశలపై నీళ్లు

- ప్లేఆఫ్స్ చేరుకున్న ఆర్‌సీబీ
- చెలరేగిన వెంకటేశ్, విరాట్
- 23 రన్స్ తేడాతో పంజాబ్‌పై గెలుపు

డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) మరో టైటిల్ దిశగా దూసుకెళ్తోంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపుతూ ఐపీఎల్ 19వ సీజన్‌లో అందరికంటే ముందుగా ప్లేఆఫ్స్ బెర్తు సొంతం చేసుకుంది. వెంకటేశ్ అయ్యర్ (40 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 73 నాటౌట్)కు తోడు కింగ్ కోహ్లీ (37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 58) అర్ధ శతకంతో సత్తా చాటడంతో ఆదివారం సాయంత్రం జరిగిన మ్యాచ్‌లో 23 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌ను ఓడించింది. 9 విజయాలు 18 పాయింట్లతో బెంగళూరు అగ్రస్థానంలోకి రాగా.. సీజన్‌ను ఘనంగా ప్రారంభించిన పంజాబ్‌కు ఇది వరుసగా ఆరో ఓటమి కావడం గమనార్హం. దాంతో తమ చివరి మ్యాచ్‌లో గెలిచినా ఆ జట్టుకు ప్లేఆఫ్స్ బెర్తు గ్యారంటీ లేకుండా పోయింది. హైస్కోరింగ్ పోరులో తొలుత ఆర్‌సీబీ 20 ఓవర్లలో 4 వికెట్లకు 222 పరుగుల భారీ స్కోరు చేసింది. దేవదత్ పడిక్కల్ (25 బంతుల్లో 45), టిమ్ డేవిడ్ (12 బంతుల్లో 28) కూడా రాణించారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్ ఓవర్లన్నీ ఆడి 8 వికెట్లు కోల్పోయి 199 పరుగులకే పరిమితమైంది. శశాంక్ సింగ్ (27 బంతుల్లో 56) ఒంటరి పోరాటం చేసినప్పటికీ జట్టును గెలిపించలేకపోయాడు. ఆర్‌సీబీ రసిఖ్ సలామ్ (3/36), భువనేశ్వర్ (2/38) రాణించారు. వెంకటేశ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

### శశాంక్ ఆశలు రేపినా..

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్‌కు ఆరంభంలోనే చుక్కెదురైంది. ఆర్‌సీబీ పేస్ ఎటాక్ ధాటికి టాపార్డర్ కుదేలైంది. . వెటరన్ పేసర్ భువనేశ్వర్ ఇన్నింగ్స్ మూడో బంతికే ప్రియాంశ్ ఆర్య (0)ను డకౌట్ చేసి పంజాబ్‌ను దెబ్బతీశాడు. మూడో ఓవర్లో పడిక్కల్ పట్టిన క్యాచ్‌తో మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ (2)ను వెనక్కిపంపగా.. రెండు బంతుల తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (1) రసిఖ్ సలామ్ ఔట్ స్వింగర్‌ను వెంటాడి కీపర్‌కు క్యాచ్ ఇవ్వడంతో కింగ్స్ 19/3తో ఎదురీత మొదలు పెట్టింది. కూపర్ కనోలి (37), సూర్యాంశ్ షెడ్గే (35) క్రమం తప్పకుండా ఫోర్లు, సిక్సర్లు కొడుతూ ప్రతిఘటించారు. కానీ, ఆర్‌సీబీ క్రమశిక్షణతో కూడిన బౌలింగ్, పదునైన ఫీల్డింగ్‌తో అడ్డుకుంది. కూపర్‌ను 8వ ఓవర్లో షెఫర్డ్ పెవిలియన్ చేర్చగా.. స్పిన్నర్ సుయాశ్ వేసిన 11వ ఓవర్లో షెడ్గే.. లాంగాఫ్‌లో కోహ్లీకి క్యాచ్ ఇచ్చాడు. అప్పటికి పంజాబ్ స్కోరు 93/5. ఈ దశలో సుయాశ్ తర్వాతి ఓవర్లో శశాంక్ సింగ్ మూడు సిక్సర్లతో చెలరేగి ఆశలు రేపాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన స్టోయినిస్ (37) వేగంగా ఆడి సహకరించాడు. కానీ, 17వ ఓవర్లో జోష్ హేజిల్‌వుడ్ అతన్ని ఎల్బీ చేసి ఈ భాగస్వామ్యాన్ని విడదీసి ఆర్‌సీబీ గెలుపు ఖాయం చేశాడు. ఆఖరి ఓవర్లో 33 పరుగులు కావాల్సిన దశలో శశాంక్, అజ్మతుల్లా (14) ఔటవడంతో పంజాబ్‌కు ఓటమి తప్పలేదు.



## న్యూలుక్‌లో నటి పూజిత

# రొమాంటిక్ రీంగారా..

విజయ్ ఆంటోని హీరోగా శశి దర్శకత్వంలో వచ్చిన 'బిచ్చగాడు' సినిమా ఎంతటి సక్సెస్‌ని సాధించిందో తెలిసిందే. మళ్లీ ఆ కాంబినేషన్‌ని రిపీట్ చేస్తూ రూపొందుతున్న చిత్రం 'వంద దేవుళ్లు'. రామాంజనేయులు జవ్వాజి నిర్మాత. త్వరలో సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమాలోని పాటను ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. 'రీంగారా రీంగారా..' అంటూ సాగే ఈ రొమాంటిక్ మెలొడీని భాష్యశ్రీ రాయగా, బాలాజీ శ్రీరామ్ స్వరపరిచారు. సంతోష్ హరిహరన్, మానసి జి.కణ్ణన్ ఆలపించారు. యువజంట లిజమోల్ జోస్, అజయ్ దీషాన్‌లపై చిత్రీకరించిన ఈ పాట యువతను ఆకట్టుకునేలా ఉంది. ఈ చిత్రానికి మాటలు: భాష్యశ్రీ, కెమెరా: ఎస్‌బీ దర్శన్ కిర్లోష్, సమర్పణ: ఫాతిమా విజయ్ ఆంటోని, నిర్మాణం: విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్, సర్వంత్‌రామ్ క్రియేషన్స్.



# నా ఫస్ట్ క్రష్ అతడే.. ఇప్పటికీ నాకు మంచి స్నేహితుడిగా ఉన్నాడు.. హీరోయిన్ కాజల్..

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ శాబ్దానికి పైగా సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా తన హవా కొనసాగించారు. కెరీర్‌లో దాదాపు అందరు అగ్ర హీరోల సరసన నటించి మెప్పించిన కాజల్, పెళ్లి తర్వాత కూడా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ సరైన ఛాన్స్ కోసం వెయిట్ చేస్తుంది. తాజాగా ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి. గ్లామర్ ఫీల్డ్‌లో హీరోయిన్ల వ్యక్తిగత జీవితాలు, వారి ప్రేమాయణాలు, రిలేషన్ షిప్స్ గురించి ఎప్పుడూ ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంటుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్లు సీరియస్ రిలేషన్‌షిప్‌లలో ఎందుకు ఉండలేరు అనే విషయంపై కాజల్ అగర్వాల్ ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "సాధారణంగా చాలామంది హీరోయిన్లు తమకు క్రషెస్ ఉన్నాయని చెబుతారు కానీ, ఎలాంటి సీరియస్ రిలేషన్ షిప్‌లో లేమని, బాయ్‌ఫ్రెండ్స్ ఎవరూ లేరని అంటుంటారు. దీనిపై మీ అభిప్రాయం ఏంటి?" అని యాంకర్ అడిగారు. కాజల్ మాట్లాడుతూ.. "ఇది ఒక్కొక్కరి వ్యక్తిగత నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. కానీ ఒక హీరోయిన్‌గా నాకూ ఆ పరిస్థితి ఏంటో అర్థమవుతుంది. హీరోయిన్లు ప్రస్తుతం ఎలాంటి సీరియస్ రిలేషన్‌షిప్‌లలో ఉండకపోవడానికి గల ప్రధాన కారణం సమయం లేకపోవడమే. అసలు సమయం దొరకదు. నిరంతరం షూటింగ్‌లు, ప్రయాణాలు, ప్రమోషన్లతో లైఫ్ చాలా బిజీగా సాగుతుంది. అలాంటి షెడ్యూల్స్ మధ్య ఒక బంధానికి ఇవ్వాల్సిన సమయాన్ని కేటాయించడం చాలా కష్టం" అని కాజల్ స్పష్టం చేశారు.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020